జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?

మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది

వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 5 సంచిక 248 | హైదరాబాద్, జూన్ 28 మంగళవారం 2022 | 8 పేజీలు | వెల : 5.00

# నేటి నుండి రైతుల ఖాతాల్లోకి రైతుబంధు నిధులు..



హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి: రైతులకు శుభవార్త. వానాకాలం రైతుబంధు నిధులు అందుకునేందుకు వేళయ్యింది. మగళవారం నుంచే అన్నదాతల ఖాతాల్లో డబ్బు జమ అవ్వనుంది. మంగళవారం (జూన్ 28) నుంచి నుంచి తెలంగాణ రైతులు ఖాతాల్లో వానాకాలం రైతుబంధు నిధులు జమ అవ్వనున్నాయి. ఈ క్రమంలో ముఖ్యమంత్రి కేసీఆర్‌కు రైతుల పక్షాన రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. 68.10 లక్షల మంది అన్నదాతలు రైతుబంధుకు అర్హులని మంత్రి తెలిపారు. కోటి 50 లక్షల 43 వేల 606 ఎకరాలకు సాయం అందనుందని వెల్లడించారు. పంపిణీకి రూ.7521.80 కోట్ల నిధులు సిద్దంగా ఉన్నట్లు తెలిపారు. ఒక ఎకరా నుంచి మొదలుకుని ఆరోహణ క్రమం(చిన్న సంఖ్య నుండి పెద్ద సంఖ్య)లో రైతుల ఖాతాల్లో నిధులు జమవుతాయని స్పష్టం చేశారు. ఈ మేరకు ఎకరాల వారీగా బిల్లుల జాబితా రూపొందించి ఆర్థికశాఖకు అందించింది వ్యవసాయ శాఖ. కాగా మొదటిసారి రైతుబంధు తీసుకునే రైతులు వెంటనే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను కలిసి పట్టాదార్ పాసుబుక్కు, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా వివరాలు అందించి నమోదు చేసుకోవాలని అధికారులు సూచించారు. కేంద్రం ఎన్ని ఆర్థికపరమైన అడ్డంకులు సృష్టించినా రైతుల మీద అభిమానంతో రైతుబంధు నిధుల విడుదలకు సీఎం ఆదేశాలు ఇచ్చారని మంత్రి నిరంజన్ రెడ్డి తెలిపారు. మార్కెట్లో డిమాండ్ ఉన్న పత్తి, కంది, ఇతర అపరాలు, నూనెగింజల పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని కోరారు. జూలై 15వ తేదీ వరకు పత్తి విత్తుకునే అవకాశం ఉన్నందున రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. వర్షాలు కొంత ఆలస్యమయినందున తేలిక నేలలలో 5 నుండి 6.5 సెంటిమీటర్లు, బరువు నేలలలో 6 నుండి 7.5 సెంటిమీటర్ల వర్షపాతం నమోదు అయిన తర్వాతనే రైతులు వర్షాధార పంటలను విత్తుకోవాలని మంత్రి సూచించారు.

# తెలంగాణలో కమల వ్యూహం..!

## జులై 2,3 తేదీల్లో బీజేపీ నేషనల్ ఎగ్జిక్యూటివ్ మీట్

## భాగ్యనగరానికి తరలిరానున్న కమలదళం

## హైదరాబాద్ వేదికగా కమలం కొత్త వ్యూహం

## దక్షిణాధిలో విస్తరణపై సమగ్ర చర్చ

## తెలంగాణాలో అధికారం కోసం దిశానిర్దేశం



హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి:హైదరాబాద్ లో ఈ వారం జరిగే జాతీయ కార్యవర్గ సమావేశం బీజేపీలో మాత్రమే కాదు... తెలంగాణా రాజకీయాల పైనా తన ముద్రవేయబోతోంది. జులై 2-3 తేదీల్లో జరిగే ఈ సమావేశానికి భారతీయ జనతాపార్టీ నాయకత్వం మొత్తం భాగ్యనగరానికి తరలిరానుంది. రెండురోజుల పాటు జరిగే ఈ సమావేశాల్లో పార్టీకి సంబంధించి కీలక నిర్ణయాలతో పాటు ముఖ్యమైన నియామకాలు కూడా చేపట్టనున్నారు. ఇక కోవిడ్ తరువాత జరుగుతున్న తొలి పూర్తిస్థాయి కార్యవర్గ సమావేశాన్ని తెలంగాణలో నిర్వహించడం ప్రాధాన్యత సంతరించుకుంది. తెలంగాణాలో పార్టీ విస్తరణ కోసం సర్వశక్తులు ఒడ్డుతున్న కమలదళం.. ఈ వేదిక ద్వారా రాష్ట్రంలో పార్టీ విస్తరణకు రాజమార్గం నిర్మించనుంది.

**జాతీయ రాజకీయాలపై కీలక నిర్ణయాలు..**

ఈ సమావేశాల్లో పార్టీ జాతీయ అధ్యక్షుడు నడ్డా, పార్లమెంటరీ చైర్‌పర్సన్ హోదాలో ప్రధాని నరేంద్రమోదీతో పాటు ఆర్ఎస్ఎస్ నుంచి బీజేపీలో సభ్యుడిగా ఉన్న పార్టీ ప్రధానకార్యదర్శి బీఎల్ సంతోష్ కీలక నాయకత్వంగా వ్యవహరిస్తారు. వీరితో పాటు పార్టీలో కీలకనేత అయిన హోంమంత్రి అమిత్ షా అదే విధంగా 19 రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ సమావేశాల్లో పాల్గొంటారు. జాతీయ కార్యవర్గ సమావేశాలకు ఇందులో సభ్యులుగా ఉన్న 80 మంది ఆఫీసు బేరర్లు హాజరవుతారు. పార్టీ అత్యున్నత నిర్ణాయక మండలి హాజరయ్యే ఈ సమావేశాల్లో కీలకమైన అంశాలపై చర్చించే **(మిగతా 3లో..)**

# నేడే కేసీఆర్ చేతుల మీదగా టీ హబ్ 2 ప్రారంభం



హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి: అంకుర కంపెనీల ఇంక్యుబేటర్ టీ హబ్ రెండో విడతను మంగళవారం సీఎం కేసీఆర్ ప్రారంభించనున్నారని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి వెల్లడించారు. హైదరాబాద్‌లోని రాయదుర్గంలో టీ హబ్ టూ భవనాన్ని సిద్ధం చేసినట్లు తెలిపారు. తద్వారా నూతన ఆలోచనలను మరిన్ని స్టార్టప్‌లకు మంచి వాతావరణాన్ని కల్పించినట్లు అవుతుందని మంత్రి ట్వీట్ చేశారు. భవిష్యత్తును ముందుగానే చెప్పాలంటే దానికి సృష్టించడమే మార్గమన్న అమెరికా మాజీ అధ్యక్షులు అబ్రహాం లింకన్ వ్యాఖ్యలను కేటీఆర్ ఈ సందర్భంగా ఉటంకించారు. హైదరాబాద్ రాయదుర్గంలో 3.70 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంతో ప్రపంచంలోనే అతిపెద్ద టెక్నాలజీ స్టార్టప్ ఇంక్యుబేటర్ కానుందని ఆయన తెలిపారు. ఇప్పటికే ఫేజ్-1 ద్వారా 1100 కంపెనీలు రూ. 1860 కోట్ల నిధులు సేకరించాయని కేటీఆర్ వెల్లడించారు. కార్యక్రమానికి యూనికార్న్ స్టార్టప్‌లు మీషో, స్విగ్గీ, ప్రిస్టిన్ కేర్, డెలివరీ వ్యవస్థాపకులతో పాటు సీక్యా క్యాపిటల్, యాక్సెల్, ఎండియా పార్ట్‌నర్స్, కలారి క్యాపిటల్ వంటి వెంచర్ పెట్టుబడిదారులు, మారుతి సుజుకి, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఎస్ఏపీ వంటి కార్పొరేట్ దిగ్గజాల ప్రతినిధులు హాజరు కానున్నారు. అంకురాలతో పాటు వెంచర్ క్యాపిటలిస్టులను కూడా టీ హబ్ రెండో దశలో చోటు కల్పించనున్నారు. ఈ భవనం దేశంలోనే అతిపెద్ద ప్రపంచంలో రెండో పెద్ద ఇంక్యుబేటర్‌గా నిలవనుంది. దీంతో తెలంగాణ రాష్ట్ర ఇన్నోవేషన్ ఎకోసిస్టం మరింతా బలపడుతుందని ప్రభుత్వం ఆశాభావంతో ఉంది. టీ హబ్ రెండో దశతో రాష్ట్ర ఖ్యాతి జాతీయ స్థాయిలో మరింత ఇనుమడిస్తుందని ఐటీ శాఖ వర్గాలు పేర్కొంటున్నాయి.

# విపక్షాల అభ్యర్థిగా యశ్వంత్ సిన్హా నామినేషన్

## యశ్వంత్ సిన్హా నామినేషన్ కు హాజరైన రాహుల్, కేటీఆర్



ఢిల్లీ, ప్రజాపాలన ప్రతినిధి: విపక్షాల రాష్ట్రపతి అభ్యర్థిగా కేంద్ర మాజీ మంత్రి యశ్వంత్ సిన్హా నామినేషన్ వేశారు . అపోజిషన్ పార్టీల మద్దతుతో ఆయన రాష్ట్రపతి ఎన్నికల్లో బరిలో ఉన్నారు. నామినేసన్ కార్యక్రమానికి కాంగ్రెస్ నేతలు రాహుల్, ఖర్గే, జైరాం రమేష్ , ఎన్సీపీ నుంచి శరద్ పవార్, ప్రఫుల్ పటేల్, ఎస్పీ నుంచి మాజీ సీఎం అఖిలేష్ యాదవ్, డీఎంకే నుంచి రాజా, టీఆర్ఎస్ నుంచి కేటీఆర్, నామా, ఎన్సీ నుంచి ఫరూఖ్ అబ్దాల్లా హాజరయ్యారు. అటు టీఎంసీ నుంచి సౌగతో రాయ్, సీపీఎం నుంచి సీతారాం ఏచూరీ అటెండయ్యారు. ఎన్డీయే రాష్ట్రపతి అభ్యర్థి ద్రౌపది ముర్ము జూన్ 24న నామినేషన్ వేశారు. రాజ్యసభ సెక్రటేరియట్ లో ఆమె నామినేషన్ దాఖలు చేశారు. ప్రధాని మోడీ ఆమె నామినేషన్ ను ప్రతిపాదించగా..50మంది సభ్యులు బలపరిచారు. ఈ నామినేషన్ కార్యక్రమానికి బీజేపీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా, వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి సహా పలువురు కేంద్రమంత్రులు, బీజేపీ పాలిత రాష్ట్రాల సీఎంలు హాజరయ్యారు.

# నెరవేరిన ఉమ్మడి మెదక్ ప్రజల కోరిక..

## గజ్వేల్‌లో మొదటి రైలు కూత



గజ్వేల్, ప్రజాపాలన ప్రతినిధి: ఇటీవలే ఏర్పాటు చేసిన గజ్వేల్ రైల్వే స్టేషన్‌లో మొదటి రైలు సోమవారం ప్రారంభమైంది. మనోహరాబాద్-గజ్వేల్ సెక్షన్‌లో రవాణా అవుతున్న మొదటి సరుకు రవాణా రైలు కూడా ఇదే.దక్షిణ మధ్య రైల్వేలోని హైదరాబాద్ డివిజన్‌లో **(మిగతా 2లో..)**

# నేడే ఇంటర్ రిజల్ట్స్

హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి: ఇంటర్మీడియట్ రిజల్ట్స్ విడుదలకు అంతా సిద్దమైంది. మంగళవారం ఉదయం 11 గంటలకు విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఫలితాలను విడుదల చేయనున్నారు. ఫలితాలను http://tsbie.cgg.gov.in, http://results.cgg.gov.in, http://examresults.ts.nic.in వెబ్‌సైట్ల ద్వారా తెలుసుకోవచ్చు. కరోనా కారణంగా మార్చిలో జరగాల్సిన ఇంటర్ పరీక్షలను మేలో నిర్వహించారు. మే 6వ తేదీ నుంచి 24వ తేదీ వరకు పరీక్షలు జరిగాయి. మొత్తం 9 లక్షల 7 వేల 393 మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ ఎగ్జామ్స్ రాశారు. 70శాతం సిలబస్ తోనే పరీక్షలు జరిగాయి. **(మిగతా 2లో..)**

# వరి వద్దు.. పత్తి బెటర్..!

## ప్రత్యామ్నాయ పంటలతో రైతులకు లాభం



హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి: వానాకాలం సాగు సీజన్‌పై సర్కార్ దృష్టి సారించింది. ఇప్పటికే ఈ దిశగా వానాకాలపు పంటల సాగు లక్ష్యాలను వ్యవసాయ శాఖ వెల్లడించింది. ఈ ప్రణాళికకు అనువుగా జిల్లాల వారీగా సాగు కార్యాచరణ మొదలైంది. వివిధ రకాల పంటల సాగు, విస్తీర్ణం, విత్తనాలు తదితర ప్రణాళికలను ప్రభుత్వం సిద్ధం చేస్తోంది. జిల్లా స్థాయి నుంచి వచ్చిన నివేదికల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం విత్తనాలు, మందుల వినియోగం, అవసరాలను గుర్తించింది. ప్రధాన పంట వరిని కట్టడి చేసి పత్తి, కంది వంటి ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలని నిర్ణయించింది. ఈ సీజన్‌లో లక్షా 42 వేల ఎకరాల్లో సాగు జరుగుతుందనే అంచనాలుండగా, ఇందులో 70లక్షల ఎకరాల్లో పత్తికి ప్రాధాన్యతనివ్వాలని, 45 లక్షల ఎకరాల్లో వరి, 15లక్షల ఎకరాల్లో కందిపంట దిశగా కార్యాచరణతో ముందుకు సాగుతోంది. గతేడాది వరి పంట **(మిగతా 3లో..)**

## మండలానికో టీవీ ఛానల్ ఓనర్ అయ్యే సువర్ణవకాశం... మీకోసమే

సమస్య ఏదైనా తక్షణ పరిష్కారం కావాలంటే మీడియా పాత్ర తప్పనిసరి. పేద, ధనిక తేడా లేకుండా బహుజన రాజ్యాధికారమే ధ్యేయంగా బహుజన సమస్యల మీద అలుపెరుగని పోరాటం చేస్తున్న మాస్టర్ కీ (అంబేద్కర్ టీవీ) టీవీ ఛానల్ వినూత్న పద్ధతిలో మండలానికి ఒక ఓనర్ చొప్పున అవకాశం కల్పిస్తుంది....

**మీ మండలానికి మీరే ఓ టీవీ ఛానల్ ఓనర్ కావచ్చు**

మాస్టర్ కీ టీవీ (అంబేద్కర్ టీవీ ఛానల్) మీకు అటువంటి సువర్ణవకాశం కల్పిస్తుంది. రండి .. బహుజనులారా కదలిరండి...మాస్టర్ కీ (అంబేద్కర్ టీవీ) టీవీ ఛానల్ లో భాగస్వాములు అవ్వండి.

వివరాలకు 91549 58315 సంప్రదించండి

**బహుజన బాట-అంబేద్కర్ టీవీ మాట**

షరతులు వర్తిస్తాయి..

ప్రకటన

## బురద నీటిని రోడ్డుపై వదిలినందుకు జరిమానా విధించిన మున్సిపల్ అధికారులు



బెల్లంపల్లి జూన్ 27 ప్రజా పాలన ప్రతినిధి: బెల్లంపల్లి పట్టణంలోని పోస్టాఫీసు బస్తీకి చెందిన బలరాం చౌబే తండ్రి మిట్టల్ లాల్ బోర్ వేయడం వలన బురద నీరు రోడ్డు మీదకు వచ్చి రోడ్డు పైన వెళ్లే వాహనదారులకు మరియు పాదాచారలకు ఇబ్బంది కలిగించినందుకు పది వేల రూపాయల జరిమానా విధించినట్లు బెల్లంపల్లి ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్ గోపు గంగాధర్ ఆదేశాల మేరకు బోరును తవ్వగా వచ్చిన మురికి నీరు అంతా రోడ్లపైకి రావడంతో, ప్రజలకు ఇబ్బందికరంగా మారిందని వచ్చిన ఫిర్యాదు మేరకు తనిఖీలు నిర్వహించి, రానున్న రోజుల్లో ఎవరు కూడా ప్రజలకు అసౌకర్యం కలిగించే పనులు చేయకూడదని వారు పట్టణ ప్రజలకు, వ్యాపారస్తులకు, విజ్ఞప్తి చేశారు. ఇలాంటి చర్యలకు ఎవరు పాల్పడ కూడదనే ఉద్దేశంతోనే ,పది వేల రూపాయల జరిమానా విధించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ సుధాకర్ మరియు జెవాన్ రామస్వామి, తదితరులు పాల్గొన్నారు

## రహదారి వెడల్పు పై జాప్యాన్ని విడనాడాలి

**ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి చిరంజీవి**



ఆసిఫాబాద్, ప్రజాపాలన ప్రతినిధి: జిల్లా కేంద్రంలోని అటవీ శాఖ చెక్ పోస్ట్ నుండి ఆదిలాబాద్ ఎక్స్ రోడ్డు వరకు రోడ్డు వెడల్పు చేయడంలో అధికారులు చేస్తున్న జాప్యాన్ని విడనాడాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి చిరంజీవి డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్పాయి ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ పెరిగిందని అధికారులు దీనికనుగుణంగా రోడ్డు వెడల్పు చేయడానికి నిర్ణయం తీసుకున్నారని అన్నారు. గతంలో ఉన్న అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో చెక్ పోస్ట్ నుండి ఆదిలాబాద్ ఎక్స్ రోడ్ వరకు మార్కింగ్ చేశారని గుర్తు చేశారు. అయితే ఆ పనులు అక్కడే ఆగిపోయాయని, మార్కింగ్ చేసిన వరకు వెంటనే తొలగించి రోడ్డు వెడల్పు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

# నెరవేరిన ఉమ్మడి మెదక్ ప్రజల కోరిక..

**(మొదటిపేజీ తరువాయి)**

గజ్వేల్ స్టేషన్ ఉంది. ఇక్కడ సరుకుల లోడింగ్, అన్‌లోడింగ్ కోసం ఇటీవలే అనుమతులు ఇచ్చారని దక్షిణ మధ్య రైల్వే అధికారులు వెల్లడించారు. ఇందులో భాగంగా, 21 బీసీఎన్ వ్యాగన్లలో ఎరువులతో కూడిన మొదటి రేక్ కాకినాడ నుంచి బుక్ చేయబడి గజ్వేల్ స్టేషన్‌లోని గజ్వేల్ గూడ్స్ షెడ్‌లో అన్‌లోడింగ్ కోసం ఉంచారని, గజ్వేల్ స్టేషన్‌కు చేరుకున్న మొదటి రేక్ ద్వారా 1,844 టన్నుల ఎరువులు రవాణా చేయబడినట్లు తెలిపారు. గజ్వేల్ స్టేషన్ తెలంగాణ స్టేషన్‌లో ముఖ్యమైన స్టేషన్ అని అన్నారు. మనోహరాబాద్-కొత్తపల్లి మధ్య నూతన రైల్వే లైన్ ప్రాజెక్టులో భాగంగా గజ్వేల్‌లో నూతన రైల్వే లైను నిర్మించినట్లు స్పష్టం చేశారు. మొదటి దశలో 2020 జూన్‌లో మనోహరాబాద్-గజ్వేల్ మధ్య 31 కిమీల మేర నూతన రైల్వే లైన్ పూర్తయ్యి ప్రారంభించినట్లు, మిగతా సెక్షన్లలో పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. గజ్వేల్ స్టేషన్‌లో సరుకు రవాణా నిర్వహణతో సరుకు రవాణా వినియోగదారులు తమ సరుకులను రవాణా చేసి వారి వ్యాపార లావాదేవీల పెరుగుదలకు ఎంతో తోడ్పడుతుందని అన్నారు. స్టేషన్ పరిసర ప్రాంతాలకు ఆహార ధాన్యాలు, ఎరువులు వంటి అత్యవసర సరుకులను వేగంగా మరియు తక్కువ ఖర్చుతో రవాణా చేయడానికి కూడా ఇది తోడ్పడుతుందన్నారు. కరీంనగర్ వైపు దగ్గరగా, అనుకూలమైన మార్గంగా ఉండే ఈ రైల్వే లైన్ పనులు మొత్తం పూర్తయితే మెదక్, సిద్దిపేట జిల్లాల నివాసితుల చిరకాల వాంఛ నెరవేరుతుందన్నారు. మొదటి రేక్‌లో ఆదివారం కాకినాడలోని నాగార్జున ఫర్టిలైజర్స్, కెమికల్స్ 1844 టన్నుల ఎరువులు లోడ్ అయ్యాయని, సోమవారం 27 జూన్ 2022 తేదీన గజ్వేల్ స్టేషన్‌కు చేరుకుందన్నారు. ఈ గూడ్స్ రైలు 632 కిమీలు మేర ప్రయాణించిందని తెలిపారు. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ఒక ప్రకటనలో తెలుపుతూ.. గజ్వేల్ స్టేషన్‌ను అభివృద్ధి చేసి సరుకు రవాణా ప్రారంభానికి కృషి చేసిన హైదరాబాద్ డివిజన్, కనస్ట్రక్షన్ విభాగం అధికారులు, సిబ్బంది బృందాన్ని అభినందించారు. దీంతో గజ్వేల్ చుట్టు పక్కల ప్రాంతాలు, దేశంలోని వివిధ ప్రాంతాల మధ్య సరుకు రవాణా ప్రోత్సాహానికి ఉపయోగకరంగా ఉంటుందని ఆయన అన్నారు.

# నేడే ఇంటర్ రిజల్ట్స్

**(మొదటిపేజీ తరువాయి)**

వాస్తవానికి ఎగ్జామ్స్ పూర్తయిన నెల రోజుల్లోనే ఇంటర్ ఫలితాలను విడుదల చేస్తామని ఇంటర్ బోర్డ్ గతంలో వెల్లడించింది. అయితే ఇంటర్ ఫలితాల విడుదల పలుసార్లు వాయిదా పడడంతో విద్యార్థులు ఆందోళనకు గురయ్యారు. అయితే ఎట్టకేలకు మంగళవారం విడుదల అవుతుండడంతో విద్యార్థుల ఆందోళనకు ఫుల్ స్టాప్ పడింది.

# మహానీయుల ఆశయాలను సాధిద్దాం

**సిపిఐ జాతీయ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు**

**డా.బిఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావ్ మహానీయుల విగ్రహాల ఆవిష్కరణ**





బోనకల్, జూన్ 27 ప్రజా పాలన ప్రతినిధి: పీడిత ప్రజల ఆశాజ్యోతి, అమరజీవి. సిపిఐ నాయకులు తూము ప్రకాష్ రావు 16వ వర్ధంతి పురస్కరించుకొని రాయన్నపేట గ్రామంలో భారత రాజ్యంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్, దేశ మాజీ ప్రధాని బాబు జగ్జీవన్రావ్ మహానీయుల విగ్రహాలను మాజీ శాసనసభ్యులు, మాజీ శాసనమండలి సభ్యులు, సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరావు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పువ్వాడ మాట్లాడుతూ.. 1971 సంవత్సరంలోనే రాయన్నపేట గ్రామంలోని ప్రజలను అంబేద్కర్ అడుగుజాడల్లో నడిపించిన ఘనత ప్రకాశరావుకే ఉందన్నారు. పేదలకు, దళితులకు ఆస్తి దక్యాలన్న ఉద్దేశ్యంతో రాయన్నపేట, కలకోట గ్రామాల్లో భూమి, ఇళ్లు, ఇళ్ల స్థలాలు పంచిపెట్టిన ఘనత కమ్యూనిస్టులకే దక్కిందన్నారు. ప్రజల కోసం పాటు పడే వారిని ప్రజలు ఎప్పటికి గుర్తుంచుకుంటారని, అందుకు డా. బిఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ జీవితమే నిదర్శమన్నారు. తూము ప్రకాశరావు కూడా ప్రజల అభ్యున్నతి కోసం పోరాడి సర్వస్వాన్ని త్యాగం చేశారని, అందుకే ప్రజలు 39 సంవత్సరాలుగా ఆయన వర్ధంతి ఘనంగా నిర్వహిస్తున్నారన్నారు. ప్రస్తుతం దేశం గడ్డుపరిస్థితులను ఎదుర్కొంటుందని, చట్టసభల్లో కమ్యూనిస్టు పార్టీ ప్రాబల్యం తగ్గడమే అందుకు కారణమన్నారు. గత ప్రభుత్వాలు ఏమి చేయలేదని, గద్దెక్కిన నరేంద్రమోడీ దేశ సంపదను బడాబాబులకు వంచి పెడుతూ పేదల పొట్ట కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

**స్వంత ఊరికి సేవ చేయడం గొప్పవిషయం....**

మాజీ కొత్తగూడెం శాసన సభ్యులు, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కూచండేని సాంబశివరావు. విద్య, వైద్య రంగాల్లో సొంత ఊరితో పాటు మండలానికి, జిల్లా కి సేవ చేయాలనే తృష్ణా కలగడం గొప్ప విషయమని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కూనంనేవి సాంబశివరావు కొనియాడారు. పేద ప్రజలకు తక్కువ ఖర్చుతో అంబులెన్స్ సౌకర్యం కల్పించడం, బీపీ, షుగర్ క్యాంపు అంబులెన్స్ ను అనుసంధానించాలన్న ఉద్దేశ్యంతో బత్తినేని ఛారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన అంబులెన్స్ కు కూనంనేని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమరజీవి తూము ప్రకాశరావు పేదల అభ్యున్నతి కోసం కృషి చేసి తన జీవితాన్ని త్యాగం చేస్తే అదే బాటలో ఆయన వారసులు నడవడం అభినందనీయమన్నారు. బత్తినేని ఛారిటబుల్ ట్రస్ట్ వారు విద్య వైద్య రంగాల్లో చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు.

**దళిత గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ప్రకాశరావు భాగం, పోటు......**

దళితులు అందరితో సమానంగా జీవించాలన్న ఉద్దేశ్యంతో 1969లో వారికి పక్కా ఇళ్లు నిర్మించాలన్న కలకోట, రాయన్న పేట గ్రామాల్లో దళితులు స్వంత ఇళ్లు నిర్మించుకోవడానికి ప్రకాశరావు కృషి చేశారన్నారు. రాయన్నపేట తూము ప్రకాశరావు 39వ వర్ధంతి సభలో వారు మాట్లాడుతూ కలకోట చేపల చెరువును దళితులకే దక్కే విధంగా కృషి చేసినందుకే పెత్తందార్లు అతనిని హతమార్చారన్నారు. దళితుల పక్షాన నిలిచినందుకు గానూ నేటికి దళితులు ఆయన్ను స్మరించుకుంటున్నారని అభిప్రాయపడ్డారు. వర్ధంతి సభ అనంతరం ప్రతినెల మొదటి ఆదివారం మండల కేంద్రంలో బత్తినేని ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బీపీ, షుగర్ క్యాంప్ వైద్యులు టి పవన్ కుమార్, ఎల్ గంగాధర్ గుప్తా, నిర్వాహకులు ఆకెన పవన్, సాధనపల్లి అమర్నాథ్ ను ట్రస్ట్ ఛైర్మన్, సభ్యులు సన్మానించారు. వర్ధంతి సభకు ముందుగా కలకోటలో తూము ప్రకాశరావు, యంగల రాములుల స్మారక స్థూపాలకు పలువురు నాయకులు పూలవమాలలు చేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బత్తినేని ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ బత్తినేని నాగప్రసాదరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, బెజవాడ రవి, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు. ట్రస్ట్ సభ్యులు బత్తినేని నీరు, బత్తినేని ప్రకాష్, సిపిఎం మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, పిఎసిఎస్ ఛైర్మన్ కర్నాటి రాంకోటేశ్వరావు, సిపిఐ సీనియర్ నాయకులు జక్కా నాగభూషణం, మండల నాయకులు యుగం పెద్ద రమేష్, ఏలూరి పూర్ణచంద్, నాయకులు పారుపల్లి నరసింహరావు, బుర్రి నాగేశ్వరావు, బలుగూరి అచ్చయ్య, మేఘ శ్రీ హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 30వ తేదీ లోగా క్రీడా ప్రాంగణాల ఏర్పాటు పూర్తి చేయాలి: జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్




మంచిర్యాల బ్యూరో, జూన్ 27, ప్రజాపాలన: క్రీడా రంగ అభివృద్ధి దిశగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం చేపట్టిన క్రీడా ప్రాంగణాల ఏర్పాటులో భాగంగా జిల్లాలో నిర్ధేశించిన లక్ష్యాలను ఈ నెల 30వ తేదీ లోగా పూర్తి చేసే విధంగా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయంలోని జిల్లా అదనపు కలెక్టర్ చాంబర్ నుండి టెలీ కాన్ఫరెన్స్ ద్వారా రాజస్వ మండల అధికారులు, తహశిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 548 గ్రామాలలో క్రీడా ప్రాంగణాల ఏర్పాటు కొరకు 445 గ్రామాలను గుర్తించడం జరిగిందని, 413 స్థలాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు అప్పగించడం జరిగిందని తెలిపారు., మిగిలిన ప్రాంతాలను 2 రోజులలో గుర్తించడంతో పాటు పిట్టింగ్ పనులను 30వ తేదీ లోగా పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మన ఊరు - మన బడి కార్యక్రమంలో మొదటి విడతలో ఎంపికైన పాఠశాలల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం క్రింద 97 పాఠశాలల్లో వంటశాల పనులు మంజూరు కాగా 59 గ్రౌండింగ్ చేయబడ్డాయని తెలిపారు. , ప్రహారీగోడ నిర్మాణ పనులకు 135 పాఠశాలలలో 108 గ్రౌండింగ్ చేయడం జరిగిందని, మిగిలిన పనులను 3 రోజుల్లో త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. పారిశుధ్య నిర్వహణలో ఎలాంటి అలసత్వం, నిర్లక్ష్యం వహించవద్దని, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. గ్రామాలలో పారిశుధ్య పనుల నిర్వహణ కోసం సిబ్బంది పూర్తి స్థాయిలో పని చేయడంతో పాటు ప్రతి రోజు చెత్తను సేకరించి డంపింగ్ యార్డుకు తరలించేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. బృహత్ పల్లెప్రకృతి వనాలు, అవెన్యూ ప్లాంటేషన్ లలో మొక్కల సంరక్షణకు తగు చర్యలు తీసుకోవాలని, తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో నాటేందుకు అవసరమైన మొక్కలను నర్సరీలలో సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. వైకుంఠధామాలలో నీరు, విద్యుత్ సరఫరా ఇతరత్రా సౌకర్యాలు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేసి వినియోగించేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని తెలిపారు.

## పట్టుదలతో కష్టపడి చదివితే విజయం మీదే: ఎస్పీ సింధు శర్మ, డిఎస్పీ ప్రకాష్



జగిత్యాల, జూన్ 27 (ప్రజాపాలన ప్రతినిధి): ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకొని పట్టుదలతో కష్టపడి చదివితే విజయం మీదే అని జిల్లా ఎస్పీ సింధు శర్మ అన్నారు. సోమవారం రోజున ఎస్. కె.ఎన్.ఆర్ డిగ్రీ కళాశాల మైదానంలో నిరుద్యోగ యువతీ, యువకుల కొరకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రీ-కోచింగ్, అవుట్ డోర్ కోచింగ్ ను జిల్లా అదనపు ఎస్పీతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రీ-కోచింగ్ ను మీరందరూ సరైన విదంగా ఉపయోగించుకొని ఉద్యోగం సాధిస్తారనే నమ్మకం మాకు ఉందని కాబట్టి మీరందరూ ఆత్మవిశ్వాసంతో కష్టపడి చదవాలని సూచించారు. పోలీస్ సెలక్షన్ ప్రాసెస్ గురించి మరియు ఎగ్జామ్ పేపర్ ను గురించి మరియు చదవాల్సిన బుక్స్ గురించి నిపుణులైన వారిచే కోచింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. పోలీస్ సెలక్షన్ ప్రాసెస్ అనేది ప్రిలిమినరీ టెస్ట్, ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్ అండ్ ఫైనల్ ఎగ్జామ్ 3 దశలో ఉంటుందని ఇందులో నిర్దిష్ట ప్రణాళికతో, సరైన అవగాహనతో ముందుకు వెళితేనే ఉద్యోగం సాధించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రూపేష్ , డిఎస్పిలు ప్రకాష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు వామనమూర్తి, నవీన్ , రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లు కృష్ణ గౌడ్, వినోద్ రెడ్డి, మరియు డిస్టిక్ గార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు హైకోర్టు సీజేగా ఉజ్జల్ భూయాన్ ప్రమాణ స్వీకారం



హైదరాబాద్: రాష్ట్ర హైకోర్టు నూతన ప్రధాన న్యాయమూర్తిగా ఉజ్జల్ భూయాన్ నేడుప్రమాణ స్వీకారం చేయనున్నారు. గవర్నర్ తమిళిసై చేతుల మీదుగా ఆయన ప్రమాణ స్వీకారం చేయనున్నారు. కాగా... ఈ కార్యక్రమానికి సీఎం కేసీఆర్ హాజరవుతారా లేదా అనేది సస్పెన్స్ గా మారింది. ఇకపోతే... ఇప్పటివరకు తెలంగాణ హైకోర్టు సీజేగా ఉన్న సతీష్ చంద్రను ఢిల్లీ హైకోర్టుకు బదిలీ చేశారు. ఐదు రాష్ట్రాల హైకోర్టులకు కొత్త ప్రధాన న్యాయమూర్తుల నియామకానికి సుప్రీంకోర్టు కొలీజియం ఇటీవల సిఫార్సు చేసిన విషయం తెలిసిందే. ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ విపిన్ సంఘీని ఉత్తరాఖండ్ హైకోర్టు చీఫ్ జస్టిస్ గా నియమించాలని కొలీజియం సిఫార్సు చేసింది. బాంబే హైకోర్టు న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ అమ్జద్ ఎ. సయీద్ ను హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు సీజేగా, గుజరాత్ హైకోర్టు న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ రష్మిన్ ఎం.ఛాయను గువాహటి హైకోర్టు సీజేగా, బాంబే హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎస్.ఎస్.షిండేను రాజస్థాన్ హైకోర్టు సీజేగా నియమించాలని కొలీజియం సిఫార్సు చేసింది.

## పీవీకి సీఎం కేసీఆర్ ఘన నివాళి



హైదరాబాద్: నేడుమాజీ ప్రధాని పీవీ నర్సింహారావు జయంతి సందర్భంగా సీఎం కేసీఆర్ ఆయనకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... క్లిష్ట సమయాల్లో ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టి... దేశాన్ని కాపాడిన ఆధునిక భారతదేశ నిర్మాత పీవీ నర్సింహారావు అని కొనియాడారు. ప్రధానిగా పీవీ దేశాన్ని ఆర్థిక రంగంతో పాటు అణుశక్తి, విదేశాంగ విధానం, అంతర్గత భద్రత వంటి రంగాల్లో కూడా పరుగులు పెట్టించారన్నారు. వినూత్న విధానాలతో దేశ సంపదను గణనీయంగా పెంచిన పీవీ స్ఫూర్తి... తెలంగాణ ప్రభుత్వ కార్యాచరణలో ఇమిడి ఉందని సీఎం అన్నారు. నాయకత్వ దార్శనికతలో పీవీ దేశానికి దిక్సూచిగా నిలిచారని తెలిపారు. తెలంగాణ బిడ్డగా పీవీ అందించిన స్ఫూర్తితో ముందుకు సాగుతామని సీఎం స్పష్టం చేశారు.

# తెలంగాణలో కమల వ్యూహం..!

(మొదటిపేజీ తరువాయి)
అవకాశం ఉంది. ముఖ్యంగా దక్షిణ భారతదేశంలో పార్టీ విస్తరణకు సంబంధించి ఒక రోడ్ మ్యాప్ ప్రకటించే అవకాశం ఉంది. త్వరలోనే అసెంబ్లీ ఎన్నికలు జరిగే గుజరాత్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో ఎలాంటి వ్యూహాన్ని అమలు చేయాలనే అంశంపైనా ఈ సమావేశాల్లో చర్చించనున్నారు. పాతికేళ్లుగా అధికారంలో ఉన్న గుజరాత్ రాష్ట్రంలో అధికారాన్నినిలబెట్టుకునేందుకు బీజేపీ పక్కా వ్యూహంతో ముందుకు వెళ్లనుంది. ఇక ఉపఎన్నికల్లో ఓటమితో పాటు పార్టీలో అంతర్గత కలహాల కారణంగా బలహీనంగా ఉన్న హిమాచల్ ప్రదేశ్ లో గెలుపుకోసం బీజేపీ ఈ సమావేశాల్లోనే స్ట్రాటజీ ఖరారు చేయనుంది.

**పార్టీ నిర్మాణంపై దృష్టి**

హైదరాబాద్‌లో జరిగే జాతీయ కార్యవర్గ సమావేశంలో బీజేపీ నాయకత్వం కొన్ని కీలక నియామకాలు చేపట్టనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా పార్టీలోని వివివిధ విభాగాలకు సంబంధించి కొత్తవారిని నాయకత్వ స్థానంలోకి తీసుకోవడంతో పాటు.. కొన్ని విభాగాలకు సంబంధించి బాధ్యతల మార్పు ఉండే అవకాశం ఉంది. పార్టీ అత్యున్నత నిర్ణాయక వ్యవస్థలైన పార్లమెంటరీ బోర్డుతో పాటు సెంట్రల్ ఎలక్షన్ కమిటీలో ఖాళీగా ఉన్న స్థానాల్లోకి కొత్త వారిని తీసుకునే అవకాశం ఉంది.. ప్రస్తుత బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆధ్వర్యంలో జరిగే చివరి జాతీయ కార్యవర్గ సమావేశం ఇదే. జనవరి 2023తో నడ్డా పదవీ కాలం ముగియనుంది. దీంతో నడ్డా తరువాత జాతీయ అధ్యక్షుడిగా ఎవరుండాలి అనే అంశంపై చర్చ జరిగే అవకాశం ఉంది. పార్టీలోని వివిధ విభాగాలు చేపడుతున్న కార్యక్రమాలపై బాధ్యులు సమావేశంలో అధిష్టానానికి నివేదిక సమర్పిస్తారు. ఇక రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పార్టీ పురోగతిని జాతీయ నాయకత్వానికి నివేదిస్తారు. ఇక గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి పార్టీ కార్యకర్తల్లో ఉత్సాహం నింపేందుకు జాతీయ నాయకత్వం ఈ సమావేశాల్లో దిశానిర్దేశం చేయనున్నారు.

**తెలంగాణాపై ప్రత్యేక దృష్టి**

జాతీయ కార్యవర్గ సమావేశాలను హైదరాబాద్‌లో నిర్వహించడం ద్వారా తెలంగాణా ప్రత్యేక దృష్టి పెట్టినట్లు బీజేపీ స్పష్టం చేసింది. ఇప్పటికే అధికారపక్షం టీఆర్ఎస్ పై తీవ్రమైన అవినీతి ఆరోపణలు చేసిన బీజేపీ కేంద్ర నాయకత్వం.. రాష్ట్రంలో టీఆర్ఎస్‌ను గద్దెదించడానికి కార్యవర్గ సమావేశం వేదికగా సమరశంఖం పూరించనుంది. జాతీయ నాయకత్వాన్ని పూర్తిగా తెలంగాణాకు తీసుకురావడం ద్వారా... తమ బలం ఏంటో చూపించాలని కాషాయ పార్టీ నిర్ణయించింది. ప్రధాని నరేంద్రమోదీ, అమిత్ షా, కేంద్రమంత్రులతో పాటు పదుల సంఖ్యలో ముఖ్యమంత్రులు హైదరాబాద్‌కు రానున్నారు. కేవలం హైదరాబాద్‌లో మాత్రమే కాదు జిల్లాలకు సైతం జాతీయ నాయకులను తీసుకెళ్లాలని బీజేపీ నిర్ణయించింది. ముఖ్యంగా తెలంగాణాలోని ప్రముఖ దేవాలయాలను దర్శించుకోవడంతో పాటు వివిధ జిల్లాల్లో సామాన్యులతో కలిసి బీజేపీ దిగ్గజ నేతలు భోజనం చేయనున్నారు. ఇక హైదరాబాద్లోని భాగ్యలక్ష్మి ఆలయానికి ప్రధాని మోదీని తీసుకెళ్లడం ద్వారా తెలంగాణా ప్రజలకు బలమైన సంకేతం ఇవ్వాలని బీజేపీ నిర్ణయించింది. హైదరాబాద్‌లో జరిగే జాతీయ కార్యవర్గ సమావేశాల ద్వారా పార్టీలో నూతనోత్సాహం తీసుకువచ్చి.. తెలంగాణాలో అధికారంలోకి రావాలనేది బీజేపీ వ్యూహంగా కనిపించతోంది. బీజేపీ నేతల మాటల్లో చెప్పాలంటే... రాబోయే రోజుల్లో తెలంగాణా రాజకీయాలను కాషాయకెరటం ముంచెత్తబోతోంది.

# వరి వద్దు.. పత్తి బెటర్..!

(మొదటిపేజీ తరువాయి)
రికార్డుస్థాయిలో 62లక్షల ఎకరాల్లో సాగైంది. దేశంలో ఉప్పుడు బియ్యం నిల్వలు పేరుకుపోవడం, పలు రాష్ట్రాల్లో ఉప్పుడు బియ్యం దిగుమతులు తగ్గడంతో ఎఫ్‌సీఐ దీని సేకరణకు నిరాకరించింది. దీంతో అనివార్యంగా తెలంగాణలో వరిని తగ్గించడం మినహా మార్గం లేకుండా పోయింది. పత్తి ప్రోత్సాహంలో భాగంగా 63వేల క్వింటాళ్ల పత్తి విత్తనాలను సిద్ధం చేస్తోంది. తద్వారా 70లక్షల ఎకరాల్లో పత్తి దిశగా పకడ్బందీ చర్యలు తీసుకుంటోంది. ఇక కంది సాగు విస్తీర్ణం 8.57లక్షల ఎకరాలు కాగా, గతేడాది వానాకాలంలో సాధారణంకంటే తక్కువగా 7.56లక్షల ఎకరాల్లో రైతులు కందిని పండించారు. ఈ ఏడాది 15లక్షల ఎకరాలకు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందుకు 60వేల క్వింటాళ్ల విత్తనాలు సమకూర్చింది. మొక్కజొన్న సాధారణ విస్తీర్ణం 9.90లక్షల ఎకరాల నుంచి 5లక్షల ఎకరాలకే పరిమితం చేసింది. 3.5లక్షల ఎకరాల్లో సోయాబీన్, లక్ష ఎకరాల్లో జొన్న, 90వేల ఎకరాల్లో వేరుశనగ, 25వేల ఎకరాలల్లో ఆముదం, 84వేల ఎకరాల్లో ఇతర పంటలు సాగుచేసేలా యోచిస్తోంది. ఇక ఎరువుల సన్నాహకాలు, సమాయత్తతలో భాగంగా 24.45లక్షల టన్నుల ఎరువులు, 10.50లక్షల టన్నుల యూరియా, 1.30లక్షల టన్నుల డీఏపీ, 9.40లక్షల టన్నుల కాంప్లెక్స్, 1.25లక్షల టన్నుల ఎంవోపీ, లక్ష టన్నుల ఎస్ఎస్‌పీ సిద్ధం చేసింది.

**45లక్షల ఎకరాల్లోపే వరి సాగు..**

మరోవైపు రాష్ట్రంలో వరిసాగు ఎక్కువగా సాగు కానుందనే అంచనాల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా కూడా కార్యాచరణను మొదలు పెట్టింది. 45లక్షల ఎకరాల్లో వరిపంట సాగును అంచనా వేసుకుంది. ఈ మేరకు రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చర్యలు తీసుకుంటోంది. ఎంటీయూ, బీపీటీ, ఆర్ఎన్ఆర్, వరంగల్, జగిత్యాల రకాలకు చెందిన వరి వంగడాలను సిద్ధం చేస్తోంది. వరి విత్తనాలను 25కిలోలకు ఒక ప్యాకెట్ చొప్పున రెడీ చేస్తున్నారు. మరో ప్రత్యామ్నాయ పంటగా పేరున్న కందికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోంది. 15లక్షల ఎకరాల్లో కంది పంట సాగును ప్రోత్సహిస్తోంది.

**సేంద్రీయ ఎరువుల వినియోగానికి..**

రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించే లక్ష్యంతో ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. సేంద్రీయ ఎరువులను ఎక్కువగా వాడేలా రైతుల్లో అవగాహన కల్పిస్తున్నది,. జీలుగ, పిల్లిపెసర, జనుము విత్తనాలను సబ్సిడీతో రైతులకు అందిస్తోంది. ఈ సీజన్‌లో 2లక్షల క్వింటాళ్ల పచ్చిరొట్టె ఎరువును పంపిణీ చేసే లక్ష్యంతో ప్రభుత్వం ఉన్నది.

**భారీ డిమాండ్‌లో పత్తి**

గత సీజన్‌లో పత్తిసాగు రైతాంగాన్ని తీవ్రంగా నిరాశపర్చింది. పత్తి ధర ఎక్కువగా ఉన్నప్పటికీ ఉత్పత్తి ఎక్కువగా రాకపోవడంతో పత్తి రైతులు ఇబ్బందులపాలయ్యారు. ఎకరాకు సగటున 10క్వింటాళ్లు రావాల్సిన పత్తి గడచిన సీజన్‌లో కొన్నిచోట్ల 5 క్వింటాళ్లు కూడా రాలేదని రైతులు చెబుతున్నారు. 2021-22 వానాకాలం సీజన్‌లో రాష్ట్రంలో 36 లక్షల బేళ్ల పత్తి ఉత్పత్తి అయినట్లు మార్కెటింగ్ శాఖ వెల్లడించింది. అయితే వర్షాకాలంలో విపరీత వానలు, నేలలు జాలువారడం, పంటలు నీటమునక, గులాబీ పురుగు ప్రభావంతో పత్తి దిగుబడి తగ్గింది. ఈ నేపథ్యంలో డిమాండ్ పెరిగి ధర పెరిగింది. కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ.6025 ఉండగా, గరిష్టంగా క్వింటాలుకు రూ.12 వేల ధర పలికింది. 28లక్షల బేళ్ల పత్తిని రాష్ట్రంలోని జిన్నింగ్, ప్రెసింగ్ మిల్లర్లు కొనుగోలు చేయగా, 8లక్షల బేళ్ల పత్తి మహారాష్ట్ర, గుజరాత్, ఏపీకి చెందిన వ్యాపారులు కొనుగోలు చేశారు. ఈ నేపథ్యంలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రమేయం లేకుండానే అమ్మకాలు పూర్తయ్యాయి. ఈ కారణంగా మరోసారి కూడా పత్తి పంటకు భారీగా లాభాలు వచ్చే అవకాశం ఉందని ప్రభుత్వం చెబుతోంది. అంతర్జాతీయంగా పత్తికి ఉన్న డిమాండ్ నేపథ్యంలో పత్తి సాగును ప్రోత్సహించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది 70లక్షల ఎకరాల్లో పత్తి పంటను సాగు చేయించే లక్ష్యంతో ప్రభుత్వం కసరత్తు చేసింది.

# వలసల కాలం

హైదరాబాద్, జూన్ 27, :తెలంగాణలో ప్రధాన పార్టీలు దూకుడు పెంచాయి. ఎత్తులకు పై ఎత్తులు వేస్తున్నాయి. గెలుపు కోసం శరవేగంగా పావులు కదుపుతున్నాయి. రోజురోజుకూ తమ బలం పెంచుకునేందుకు తహతహలాడుతున్నాయి. నాయకులతో పాటు కార్యకర్తలను తమవైపు తిప్పుకునే కసరత్తు చేస్తున్నాయి. పనిలో పనిగా పక్క పార్టీలోని కీలక నేతల కోసం గాలం వేస్తున్నాయి. వలసల గాలాలను తొలిగా టీఆర్ఎస్ వేయగా.. మధ్యలో బీజేపీ.. ఇప్పుడు కాంగ్రెస్ ఆ పని చేస్తోంది. ఫలితంగా తెలంగాణ రాష్ట్ర రాజకీయం రసవత్తరంగా మారుతోంది. 2014, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఖమ్మం జిల్లాలో ఒక్కో సీటు మాత్రమే టీఆర్ఎస్ గెలిచింది. ఎన్నికలు ముగిశాక..టీడీపీ, కాంగ్రెస్ నుంచి గెలిచిన చాలా మంది ఎమ్మెల్యేలు గులాబీ కండువా కప్పుకున్న వారే. అలా వచ్చిన వారిలో కొందరు పార్టీలోనే ఉండగా..మరికొందరు గోడమీద కూర్చున్నారు. అటా ఇటా అర్థంకాని అయోమయంలో ఉన్నారనేది వాస్తవం. ఖమ్మం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, టీఆర్ఎస్ కీలక నేత తాటి వెంకటేశ్వర్లు నిన్న పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన సంగతి తెలిసిందే. 2014లో ఎమ్మెల్యే అయిన వెంకటేశ్వర్లు?2018 అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు చేతిలో ఓటమి చెందారు. ఆ తర్వాత మారిన రాజకీయ పరిణామాలతో మెచ్చా నాగేశ్వరరావు అధికార పార్టీలో చేరి గులాబీ కండువా కప్పుకోవడం విదితమే. వచ్చే ఎన్నికల్లో మెచ్చాకే టిక్కెట్ అనే చర్చ జరుగుతోంది. మెచ్చా కాకపోతే కొత్త కాపును గులాబీ పార్టీ నుంచి రంగంలోకి దించే అవకాశాలున్నాయి. తాను టిఆర్ఎస్ లో ఉన్నా టిక్కెట్ రాదనే అనుమానంతో పక్క పార్టీల వైపు చూశారాయన. ఉన్న విపక్ష పార్టీల్లో ఏది బెస్ట్ అనే ఆలోచన చేశారు తాటి వెంకటేశ్వర్లు. అనుచరులతో మంతనాలు జరపడం, అనుభవంతో ఆలోచించడం, స్థానిక పరిస్థితులను అంచనా వేసుకుని బీజేపీ కంటే కాంగ్రెస్ బెటర్ అని ఆలోచించాడు. కాంగ్రెస్ కు కూడా అక్కడ గట్టి లీడర్ కావాలి. ఇరువైపులా ఉప్పు అందింది. అంతే నేతల మధ్య మంతనాలు జరిగాయి. చకా చకా నిర్ణయాలు జరిగాయి. అంతే పార్టీలో చేరడం అయిపోయింది. మాజీ మంత్రి పీజేఆర్ కుమార్తె విజయారెడ్డిదీ అదే దారి. ఉన్న పార్టీలో ఉక్క పోతతో కాంగ్రెస్ లోకి జంప్ అయ్యారు విజయారెడ్డి. గ్రేటర్ హైదరాబాద్ మేయర్ పీఠం ఆశించినా నిరాశనే ఎదురైంది. పార్టీలో ఉన్నా..అంత వెసులుబాటుగా కనిపించలేదు. విజయారెడ్డి 2012లో వైయస్ఆర్ కాంగ్రెస్ లో చేరారు. ఆ తర్వాత 2014లో టిఆర్ఎస్‌లో చేరడం అప్పట్లో కలకలం రేపింది. కానీ ఇప్పుడు జూన్ 23, 2022న రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడం ఉత్కంఠను పెంచుతోంది. తన తండ్రి పీజేఆర్ చివరి వరకు ఉన్న కాంగ్రెస్ పార్టీలో చేరి..ఖైరతాబాద్ లో నేను రేసులో ఉన్నాననే సంకేతాలిచ్చింది. అప్పటి నుంచి మొదలైంది అసలు లొల్లి. 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ నేతగా అక్కడ గెలిచిన దానం నాగేందర్ 2014లో జరిగిన ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి చింతల రామచంద్రారెడ్డి చేతిలో ఓడిపోయారు. ఆ తర్వాత 2018లో కాంగ్రెస్‌ను వీడి గులాబీ పార్టీలో చేరారు. దానం కాంగ్రెస్ ని వీడటంతో ఆ మేరకు కాంగ్రెస్ కు అప్పటికప్పుడు బలమైన నేత లేకపోయాడు. అయినా అప్పటి పీసీసీ చీఫ్ ఉత్తమకుమార్ రెడ్డి తరుణోపాయం ఆలోచించాడు. కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా ఉన్న దాసోజు శ్రవణ్ కుమార్‌కి టికెట్ ఇచ్చారు. ఖైరతాబాద్‌లో పోటీ చేయడం దాసోజుకి పెద్దగా ఇష్టం లేకపోయినా చివరి నిమిషంలో టికెట్ దక్కడంతో బరిలోకి దిగాల్సి వచ్చింది. అయినా ఓటమి తప్పలేదు. అయినా నియోజక వర్గంలో జరిగే కార్యక్రమాలకు దాసోజు హాజరవడవే కాదు..క్యాడర్ లో ఉత్సాహం నింపే పనిచేస్తున్నారు. ఈ లోపు కాంగ్రెస్ లో మారిన సమీకరణలతో పిసిసి అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి వచ్చారు. అంతే ఖైరతాబాద్ కాంగ్రెస్‌లో స్థానికుడైన డాక్టర్ రోహిన్ రెడ్డి పేరు తెర మీదకు వచ్చింది. రేవంత్ రెడ్డి సన్నిహితుడుగా పేరున్న రోహిన్ రెడ్డికే టిక్కెట్ అనే టాక్ నడుస్తోంది. 2018 లోనే రోహిన్ రెడ్డి టిక్కెట్ కోసం పావులు కదిపినా దక్కలేదు. ఈ సారి రేసులో తానే అంటున్నారు ఆయన. గత ఎన్నికల్లోనే తనకు టికెట్ దక్కాల్సి ఉన్నప్పటికీ ఉత్తమ్ కుమార్ రెడ్డి మద్దతు ఇవ్వలేదనే వాదన చేస్తున్నారు రోహిన్ రెడ్డి అనుచరులు. అంతే కాదు కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డి ఆశీస్సులు కూడా ఆయనకు పుష్కలంగా ఉన్నాయి. రోహిన్ రెడ్డి ఎంట్రీతో దాసోజు శ్రవణ్ ఇరకాటంలో పడ్డ పరిస్థితి ఏర్పడింది. ఇదే సమయంలో ఖైరతాబాద్ నియోజక వర్గానికి చెందిన మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు సైతం టికెట్ రేసులో నేను సైతం అంటున్నారు. మహిళా కోటాలో ఈ సారి ఖైరతాబాద్ టికెట్ తనదే అనే ఆమె ధీమాతో ఉండటం ఆసక్తికరమే. ఖైరతాబాద్ కాంగ్రెస్ నేతలు టిక్కెట్ కోసం మూడు ముక్కలుగా ప్రయత్నాలు ఇప్పటి నుంచే మొదలు పెట్టారనేది నిజం. ఈ లోపే వచ్చారు పీజేఆర్ కుమార్తె విజయారెడ్డి. ఫలితంగా ఒకే టిక్కెట్ కోసం నలుగురు కీలక నేతలు పోటీ పడే పరిస్థితి వచ్చింది. కాంగ్రెస్ లో లొల్లి లేకపోతే ఆశ్చర్యం. ఆ మాత్రం ఉంటేనే హస్తం పార్టీ అనే వాదన లేకపోలేదు. అయినా ఇంకోవైపు తన గెలుపుకు కసరత్తులు చేస్తున్నారు బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యే దానం నాగేందర్. వారికి ముందు చెన్నూరు మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదేలు, ఆయన భార్య, మంచిర్యాల జడ్పీ ఛైర్ పర్సన్ భాగ్యలక్ష్మి మే19, 2022లో టీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరడం ఉత్కంఠను పెంచింది. గతంలో అధికార పార్టీ నుంచి బీజేపీలో చేరేవాళ్లు. కానీ ఇప్పుడు సీన్ మారుతోంది. కాంగ్రెస్ లో చేరుతున్నారు. అక్కడే కాదు రాష్ట్రంలోని చాలా చోట్ల కొత్త నేతల రాకతో ఇప్పుడు నియోజకవర్గాల్లో సందడి పెరిగింది. జంప్ జిలానీల చేరికతో కమలంలో జోష్ నెలకుంది. 2019, మార్చి19న మాజీ మంత్రి డికే అరుణ కాంగ్రెస్ ను వీడి బీజేపీలో చేరడంతో కమలం పార్టీలో జోష్ పెరిగింది. దానికి ముందే మాజీ ఎమ్మెల్యే అన్నపూర్ణమ్మ 2019, నవంబర్2న చేరినా అంత ఉత్సాహం రాలేదు. ఆ తర్వాత టీడీపీకి చెందిన ఇ. పెద్దిరెడ్డి, బోడ జనార్ధన్, చాడా సురేష్ రెడ్డి, మెదక్ మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, షేక్ రహ్మాతుల్లాలు బీజేపీలో చేరడం కాషాయదళంలో ఊపు తెచ్చింది. ఆ తర్వాత వరుసగా శాసనమండలి మాజీ ఛైర్మన్ స్వామి గౌడ్, కాంగ్రెస్ ప్రచార కమిటీ ఛైర్ పర్సన్ విజయశాంతి,మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, మాజీ మంత్రి చంద్రశేఖర్, నాంపల్లి కాంగ్రెస్ ఇంఛార్జ్ మహ్మద్ ఫిరోజ్ ఖాన్, సిర్పూర్ కాంగ్రెస్ ఇంఛార్జ్ పాల్వాయి హరీష్ కమలం గుర్తు పార్టీలో చేరారు. ఇదే సమయంలో నాటకీయ పరిణామాల మధ్య టీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి, కరీంనగర్ జడ్పీ మాజీ ఛైర్‌పర్సన్ తుల ఉమ, గంద్ర నళిని, ఆర్టీసీ కార్మిక సంఘం నేత అశ్వత్థామరెడ్డి, మాజీ ఎంపీ రమేశ్ రాథోడ్, అందె బాబయ్యలు బీజేపీ తీర్థం పుచ్చుకోవడంతో అంతా ఆ పార్టీ వైపు చూశారు. ఆ తర్వాత చివరిగా ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ మినహా పెద్ద నేతలెవరు చేరలేదు. అదే సమయంలో పార్టీ ఉపాధ్యక్షురాలు బండ్రు శోభారాణి బీజేపీని వీడి కాంగ్రెస్ లోకి జంప్ చేయడం చర్చనీయాంశమైంది. పార్టీ తెలంగాణ శాఖ అధ్యక్షులు బండి సంజయ్ ఏకపక్షంగా వ్యవహిస్తున్నారని, సీనియర్లను పెద్దగా పట్టించుకోవడం లేదని, పార్టీలో చేరిన వారికి పెద్దగా ప్రాధాన్యత ఉండటం లేదని..ఇప్పటికే అక్కడకు వెళ్లిన ఈటల వంటి వారికి సరైన ప్రయార్టీ లేదనే వాదన సాగుతోంది. అది నిజం కాదని బీజేపీ ఖండిస్తున్నా ఊహాగానాలు ఆగడం లేదు. తెలంగాణకు చెందిన మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, పిజేఆర్ కుమార్తె విజయారెడ్డి,మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, ఆయన సతీమణి భాగ్యలక్ష్మి చేరడంతో మళ్లీ ఇటు గాలి వీస్తుందనే చర్చ సాగుతోంది. మొన్నటి వరకు బీజేపీ వైపు చూసిన జంప్ జిలానీలు ఇప్పుడు కాంగ్రెస్ వైపు నడుస్తున్నారు. జులై 2 నుంచి4 వరకు హైదరాబాద్ బీజేపీ జాతీయ కార్యవర్గ సమావేశాలు జరుగుతున్నాయి. ఇలాంటి సమయంలో బీజేపీ వైపు నుంచి కాకుండా కాంగ్రెస్ లో చేరికలు ఉండటం కాస్తంత ఆశ్చర్యమే. ఏఐసీసీ కీలక నేత రాహుల్ గాంధీ తెలంగాణ పర్యటన తర్వాత కాంగ్రెస్ లో కాస్త కుమ్ములాటలు తగ్గాయి. తూర్పు, పడమరలా ఉండే రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డిలు అమెరికా టూర్ లో కలిసి పోయి తిరగడం ఆ పార్టీకి శుభ పరిణామమే.




"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేడ్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేడ్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.

ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

12.పర్లపల్లి చారిటబుల్ ట్రస్ట్ Rs 5000/-

13.ఓగూరి నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్, Rs 5000/-

14.కుసుమ కమల రత్నం మెమోరియల్ ట్రస్ట్ Rs 2000/-

15. రత్నశ్రీ పార్క్ ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ Rs 2000/-

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు

మా అకౌంట్ వివరాలు :

Cell No. 9154958315

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

ప్రజాపాలన

సంపాదకీయం

మంగళవారం 28, జూన్ 2022

## శాస్త్ర శోధనల గొంతు నొక్కితే ఎలా?

పర్యావరణ పరిరక్షణ విషయంలో ఇండియా పనితీరు అట్టడుగున ఉందని యేల్ యూనివర్సిటీ విడుదల చేసిన 'ది ఎన్విరాన్‌మెంటల్ పెర్‌ఫార్మెన్స్ ఇండెక్స్' బయటపెట్టింది. దీన్ని కేంద్రం విమర్శించినప్పటికీ, ఇది దేశంలోని శాస్త్ర పరిశోధనా సంస్థల స్వయం ప్రతిపత్తిపై అనేక ప్రశ్నలు లేవనెత్తుతోంది. డెహ్రాడూన్‌లోని వైల్డ్‌లైఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా తన పరిశోధనా వ్యాసాలను ప్రచురించే ముందుగా వాటిని అధికారుల పరిశీలన కోసం పంపాలని కేంద్ర మంత్రిత్వ శాఖ జారీ చేసిన హుకుం ఒకటి బయటపడింది. సామాజిక స్థాయిలో కోవిడ్ వ్యాప్తిని నిర్ధారించే సమాచారాన్ని తొక్కిపెట్టేసినట్లు కూడా వార్తలున్నాయి. దేశ రక్షణ ప్రాజెక్టులను మినహాయిస్తే, మిగిలిన పరిశోధనలపై చర్చించేందుకూ, సమర్థించుకునేందుకూ శాస్త్రవేత్తలకు స్వాతంత్ర్యముండాలి. పర్యావరణ పరిరక్షణ విషయంలో ప్రపంచ దేశాలతో పోలిస్తే ఇండియా అట్టడుగున ఉందని ఇటీవలే విడుదలైన 'ది ఎన్విరాన్‌మెంటల్ పెర్‌ఫార్మెన్స్ ఇండెక్స్' (ఈపీఐ) తెలపడం దేశంలో శాస్త్ర పరిశోధన సంస్థల స్వయం ప్రతిపత్తిపై పలు ప్రశ్నలు లేవనెత్తుతోంది. అమెరికాలోని సుప్రసిద్ధ యేల్ విశ్వవిద్యాలయం సిద్ధం చేసిన ఈ జాబితాపై భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే.వాతావరణ మార్పులు, పర్యావరణ పరిస్థితి వంటి పదకొండు వర్గాల్లో సుమారు 40 అంశాలను పరిశీలించి యేల్ యూనివర్సిటీ 'ఈపీఐ'ని సిద్ధం చేయగా కేంద్రం మాత్రం ఈ అంశాల ఎంపికే తప్పని విమర్శించింది. అత్యధిక సమాచారం అవసరమయ్యే అంశాల ఆధారంగా ఒక దేశం పర్యావరణం, వన్యప్రాణి ఆవాస పరిరక్షణలకు చేస్తున్న ప్రయత్నా లను మదింపు చేయడం సరికాదని వ్యాఖ్యానించింది. అయితే కొన్ని ఆసక్తికరమైన పరిణామాలను ఇక్కడ మనం పరిగణనలోకి తీసు కోవాల్సి ఉంటుంది. ఈపీఐ విడుదలైన నేపథ్యంలోనే కేంద్రం పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ వ్యవహారం ఒకటి వెలుగు లోకి వచ్చింది. డెహ్రాడూన్‌లోని వైల్డ్‌లైఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూఐఐ) తన పరిశోధనా వ్యాసాలను ప్రచురించే ముందుగా వాటిని అధికారుల పరిశీలన కోసం పంపాలని కేంద్ర మంత్రిత్వ శాఖ జారీ చేసిన హుకుం ఒకటి బయటపడింది.అంటే యేల్ లాంటి సంస్థలు తప్పుడు అవగాహనతో, సమాచారాన్ని ఊహించుకుని ఈపీఐ వంటి జాబితాలను రూపొందిస్తున్నాయని ఆరోపిస్తూనే... ఇంకోవైపు పర్యావరణ సంబంధిత శాస్త్రీయ సమాచారాన్నిచ్చే సంస్థల గొంతు నొక్కే ప్రయత్నం కేంద్ర మంత్రిత్వ శాఖ చేస్తోందన్నమాట!నిజానికి ఇలా మంత్రిత్వ శాఖలు పరిశోధన సంస్థల గొంతు నొక్కే ప్రయత్నం చేయడం కొత్తేమీ కాదు. డబ్ల్యూఐఐ స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థే అయినప్పటికీ కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ నేతృత్వంలోనే పనిచేస్తూం టుంది. ఇతర మంత్రిత్వ శాఖల్లోనూ ఇలాంటి సంస్థలు చాలానే ఉన్నాయి. నిధుల వితరణ మొదలుకొని అనేక అంశాల్లో మంత్రిత్వ శాఖలు సంస్థల గొంతు నొక్కే ప్రయత్నాలు చేస్తూంటాయి.కరోనా మహమ్మారి ప్రబలిన సందర్భంలోనూ ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్), వైద్య పరిశోధన విభాగాలు 2020 మే నెలలోనే దేశంలో సామాజిక స్థాయిలో కోవిడ్ వ్యాప్తిని నిర్ధారించే సమాచారాన్ని తొక్కిపెట్టేసినట్లు వార్తలున్నాయి. ఈ వివరాలు ప్రచురి తమై ఉంటే వైరస్ నియంత్రణలో కేంద్రం భేషుగ్గా పనిచేస్తోందన్న ప్రచారంలోని డొల్లతనం ఇట్టే బయటపడేది. ఆ తరువాతి కాలంలో ఇదే విషయం రుజువైన సంగతి తెలిసిందే.కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు తమ పరిధిలోకి రాని పరిశోధనా సంస్థలపై కూడా పెత్తనం చలాయించే ప్రయత్నాలు చేసిన సందర్భాలు బోలెడు. భారత్‌లో ఎన్‌డీఎం-1 సూపర్ బగ్ ఉనికిని బ్రిటిష్ శాస్త్రవేత్తలు బట్టబయలు చేసినప్పుడు కేంద్ర ఆరోగ్య శాఖ, ఐసీఎంఆర్ రెండూ ఈ అంశంపై వ్యాఖ్యానించకుండా ప్రైవేట్ సంస్థ లనూ హెచ్చరించినట్లు సమాచారం ఉంది.వైద్యం కోసం పలువురు విదేశీయులు భారత్‌కు విచ్చేస్తున్నారన్న 'మెడికల్ టూరిజం' దెబ్బ తినకుండా ఈ ప్రయత్నం అన్నమాట. అయితే కొన్ని నెలల తరువాత ఆరోగ్య శాఖ స్వయంగా ఎన్‌డీఎం-1 కారణంగా కొన్ని మందులకు నిరోధకత ఏర్పడుతున్నట్లు అంగీకరించాల్సి వచ్చింది. ఈ అంశంపై ఒక టాస్క్‌ఫోర్స్‌నూ ఏర్పాటు చేయాల్సి వచ్చింది. నావీ1సీ పేరుతో ప్రయోగించిన ఓ ఉపగ్రహంలో తీవ్రస్థాయి లోపాలున్నాయనీ,వైఫై సిగ్నళ్లకు స్పందిస్తోందనీ 2018లో ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీల శాస్త్రవేత్తలు గుర్తించగా... ఇస్రో వారి గొంతును నొక్కేసిందని సమాచారం. డబ్ల్యూఐఐ, నాగ్‌పూర్ కేంద్రంగా పనిచేస్తున్న నేషనల్ ఎన్విరాన్ మెంటల్ ఇంజినీరింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (నీరి) వంటివి ఈ దేశానికి చాలా కీలకమైనవి. ప్రభుత్వ విధానాల రూపకల్పనకూ, పర్యావరణ పర్యవేక్షణకూ అవసరమైన పలు అంశాలపై ఈ సంస్థలు పరిశోధనలు చేస్తూంటాయి. భారీ ప్రాజెక్టులకు అనుమతులు ఇచ్చే ముందు వాటి కారణంగా వన్యప్రాణులకు, పర్యావరణానికి జరుగుతున్న నష్టంపై కూడా ఈ సంస్థలే నివేదికలివ్వాలి. 1990ల మధ్యలో డబ్ల్యూఐఐ శాస్త్రవేత్తలు దేశంలో ఆలివ్ రిడ్లే తాబేళ్ల దయనీయ పరిస్థితిపై ఓ శాస్త్రీయ జర్నల్‌లో ప్రచురించడం ఒక రకంగా సంచలనం సృష్టించిం దని చెప్పాలి.తూర్పు తీర ప్రాంతంలో ఈ తాబేళ్లకు భారీ ప్రాజెక్టులు, యాంత్రిక ట్రాలింగ్‌ల కారణంగా మరింత విపత్తు రానుందని డబ్ల్యూఐఐ హెచ్చరించింది కూడా! గహిర్‌మాత బీచ్‌లో వేల తాబేళ్లు సంతానోత్పత్తి చేస్తూంటాయి. అయితే ఈ ప్రాంతానికి దగ్గరలోని ఓ ద్వీపంలో క్షిపణి పరీక్షా కేంద్రం ఒకటి ఏర్పాటు కావడంతో తాబేళ్ల ఉనికి ప్రశ్నార్థకమైంది. "డీఆర్‌డీవో వాడే ప్రకాశవంతమైన లైట్లు ఆ తాబేళ్లకు ప్రాణాంతకంగా మారాయి" అని డబ్ల్యూఐఐ శాస్త్రవేత్త ఒకరు విస్పష్టంగా తన పరిశోధనా వ్యాసంలో రాశారు. ఆ తరువాత డీఆర్‌డీవో శాస్త్రవేత్తలు లైట్ల కాంతిని నియంత్రిస్తామని ప్రకటించాల్సి వచ్చింది.పర్యావరణ సంబంధిత వ్యాజ్యాల్లో చాలా సందర్భాల్లో న్యాయ స్థానాలు కూడా పరిశోధనా సంస్థల, ఆయా రంగాల్లో నిపుణుల 'స్వతంత్ర' నివేదిక కోసం అడుగుతూంటాయి. చార్‌ధామ్ హైవే డెవలప్‌మెంట్ ప్రాజెక్టుల విషయాన్నే ఉదాహరణగా తీసుకుంటే... జాతీయ భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాజెక్టుకు సుప్రీంకోర్టు ఓకే చెప్పినా పర్యావరణ సంబంధిత ఆందోళనలను సమాధాన పరిచేందుకు ఓ పర్యవేక్షణ కమిటీని కూడా ఏర్పాటు చేసింది. ఈ కమిటీకి సాంకేతిక సహాయం డెహ్రాడూన్‌లోని ఫారెస్ట్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, 'నీరి' అందించాయి.ఐఐటీ రూర్కీ వంటి సంస్థలు తయారు చేసిన నివేదికలు పలు జలవిద్యుత్ కేంద్రాలకు అనుమతు లివ్వడంలో ఉపయోగపడ్డాయి. అయితే గతంలో 'నీరి' నివేదికలపై కూడా చాలా విమర్శలు వచ్చిన విషయం ఇక్కడ చెప్పుకోవాలి. ప్రాజెక్టును ప్రతిపాదించిన వారికి అవి అనుకూలంగా ఉన్నాయని పలువురు వేలెత్తి చూపారు. మధుర రిఫైనరీ వల్ల జరుగుతున్న వాయు కాలుష్యాన్ని తక్కువగా చూపి, చిన్న పరిశ్రమలనే తాజ్‌మహల్ కాలుష్యానికి నిందించినట్టుగా 'నీరి'పై ఆరోపణలున్నాయి. 'నీరి' డైరెక్టర్ సేవలను అవినీతి ఆరోప ణల నేపథ్యంలో అర్ధంతరంగా ముగించాల్సి రావడం, కొత్త డైరెక్టర్ నియామకంలో విపరీతమైన జాప్యం జరగడం ఇటీవలి పరిణామాలే. ఏతావాతా... దేశ పర్యావరణ పరిరక్షణకు కీలకమైన సేవ లందిస్తున్న జాతీయ స్థాయి పరిశోధనా సంస్థల వ్యవహారాల్లో వేలు పెట్టడం ఏ ఒక్కరికీ మంచి చేసే విషయం కాదు. దురదృష్టవశాత్తూ ఇటీవలి కాలంలో అన్ని స్థాయిల్లోనూ ఈ రకమైన ధోరణి పెరిగి పోతోంది. లక్షిత ప్రయోజనాలు ఏమైనప్పటికీ శాస్త్రీయ పరిశోధన లను మాత్రం స్థిరంగా కొనసాగించాలి. దేశ రక్షణకు సంబంధించిన వ్యూహాత్మక ప్రాజెక్టులను మినహాయిస్తే మిగిలిన పరిశోధనల వివ రాలను ప్రజలందరికీ అందుబాటులో ఉంచాలి.తమ పరిశోధనలపై చర్చించేందుకూ, సమర్థించుకునేందుకూ శాస్త్రవేత్తలకు పూర్తి స్వాతంత్ర్యం ఉండాలి. అయితే దేశంలో అత్యున్నత విధాన నిర్మాతలైన డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, ప్రిన్సిపల్ సైంటిఫిక్ అడ్వైజర్‌తో పాటు ఇండియన్ నేషనల్ సైన్స్ అకాడమీ వంటి సంస్థలు ఈ స్వయం ప్రతిపత్తి విషయంలో మౌనంగా ఉంటున్నాయి. పరిస్థితి చేయి దాటక మునుపే మేలుకోవడం ఎంతైనా అవసరం!

# పద్యాల్లో చద్దన్నం!



తెలుగు వారికి, చద్దెన్నంతో అనుబంధం ఈ నాటిది కాదు. నరావతరణ దశ లోనే వరిగింజల నుంచి అన్నం వండుకొని తినడంతోనే యీ కథ మొదలై ఉండాలి. నిజానికి నాటి మానవులే ఆదిమ శాస్త్రజ్ఞులు. రాత్రి మిగిలిన అన్నం పారబొయ్యకుండా మరుసటిరోజు ఎలా ఉపయోగించాలి? అన్న ప్రశ్నతో పరిశోధన ప్రారంభించి వుంటారు. ఎన్నో ప్రయోగాలూ చేసే ఉంటారు. భాషకు ఒక స్వరూపమూ, "అన్నం పరబ్రహ్మ స్వరూపం" అన్న సూక్తి ఏర్పడ టానికి ముందే, వేదకాలానికి పూర్వులూ చద్దెన్నాన్ని చవిచూసే వుంటారు. తరవాణి/ కలి తాగేవుంటారు. ఆ చల్లదనాన్నీ, ఆహ్లాదాన్నీ, ఉత్సాహాన్నీ, శక్తినీ, పుష్టినీ అనుభవించే ఉంటారు. ఫలితంగానే, "పెద్దలమాట చద్దెన్నం మూట" అన్న సామెత పుట్టించి వుంటారు. ప్రాచీన సాహిత్యం నుంచి అర్వాచీన వచన రచనా ప్రక్రియ వరకూ పలుచోట్ల చద్దెన్నం ప్రస్తావనలు చోటుచేసుకొన్నవి. వాటిలోంచి కొన్ని ఆసక్తికరమైన అంశాలు:

తిక్కన సోమయాజి: ఆంధ్రమహాభారతం, శాంతిపర్వం, మూడవ ఆశ్వాసంలో అంపశయ్య పైనున్న భీష్ముడు ధర్మరాజుకు ధర్మసందేహాల నివృత్తి చేస్తాడు. ఆ సందర్భంలో ఒక కథ ఉదాహరిస్తాడు: ఫలితుడనే మూషికం, వలలో చిక్కుకున్న రోమశుడనే మార్జాలాన్ని వలత్రాళ్లు కొరికి రక్షిస్తుంది. ఆ రెండింటి మధ్యా కొంత సంభాషణా నడుస్తుంది. ఇంతసేపటి పరిచయం వల్ల తాము మిత్రుల మైపోయామని పిల్లి ప్రకటిస్తుంది. ఇక తన దరిజేరమనీ ఎలుకను కోరుతుంది. అప్పుడు ఎలుక చెప్పిన సమాధానమిది:

క. బలుపు టురి జిక్కి పేరాకాలితో రేయెల్ల నున్న కతమున నీకుం జలిది వలసి పిలిచెద విటు వలయునె? నీపలుకులు నమ్మి వత్తునె చేరన్.- ఇక్కడ చలిది అన్నపదం ప్రాతరాహారంగా పేర్కొనబడ ది.బమ్మెర పోతనార్యుడి భాగవతం, దశమ స్కంధం, పూర్వభాగంలో ఇలా వున్నది: బలరామకృష్ణులు దూడలను మేపుతూ వనానికి చల్ది అన్నాలను తీసుకొనిపోయి అక్కడ పంక్తి భోజనాలు ఆరగించబోతారు.

వ. రామకృష్ణులు కాంతారంబున బంతి చలుదులు గుడువ నుద్యోగించి... ...సంరంభంబున గోప డింభకులు చలిది కావిడులు మూపున వహించి..- అలా వెళ్తూనే వినోదిస్తున్నారు.:

క. ...ఒకని చల్ది కావిడి నొకడడికించి దాచు... ఆ తరువాత కృష్ణుడు కొండచిలువ రూపంలోని అఘాసుడ్ని సంహరించి, మిగిలిన గోపబాలకుల్ని పిలుస్తాడు.

శా. ...రండో బాలకులార చల్దిగుడువన్‌అప్పుడు గోపాలురందరూ పద్మం ఆకారంలో కూర్చోగా కృష్ణుడు కర్ణికలాగా వెలిగాడు. అందరూ చల్దులు తినడం మొదలుపెట్టారు.

వ. ...చొక్కంబులగు చల్దుల చిక్కంబులు నక్కడించి సీ. ...ఏగు రార్గుల చల్దులెలమిఁ బన్నిదమాడి... సీ. ...మీఁగడపెరుగుతో మేళవించిన చల్దిముద్ద... ...శైశవంబు మెఱసి చల్ది గుడిచె... వ. ...గోపకుమారులు చల్దులు గుడుచునెడ...

- ఈ లోపల దూడలు దూరంగా పోయాయి. అప్పుడు కృష్ణుడు వాటిని తెస్తానని మిగిలినవారికి భరోసా ఇస్తున్నాడు:మ. ...కని తెత్తున్! గడువుండు చల్ది గొఱతల్ గాకుండా మీరందరున్... - ఇక్కడ చద్దెన్నం శ్రామిక వర్గాలవారి ప్రీతిపాత్రమైన ప్రాతరాహారంగా పేర్కొనబడింది.

శ్రీనాథ మహాకవి కాశీఖండం, కపర్దీశ్వర ప్రభావ కథనం, షష్ఠమాశ్వాసంలో చద్దెన్నాన్ని ప్రస్తావించాడు. వాల్మీకి అనే శివ భక్తుడికి ఒక రాక్షసుడు ఎదురు పడతాడు. పూర్వజన్మలో తానొక బ్రాహ్మణుడిననీ, చెడు నడత వల్ల బ్రహ్మ రాక్షసుడ్ని అయ్యాననీ చెబుతాడు. కానీ అలాకూడా మన లేక, అవలక్షణాలు గల ఒక పురుషుడిని వెతికి పట్టుకొని, అతడ్ని ఆవహించాననీ వివరిస్తాడు. ఆసందర్భంలో అతడి చెడు నడతని వర్ణిస్తాడు.

సీ. ...బ్రహ్మ సూత్రము ధరింపగా సిగ్గు వహించు చల్ది యోగిరము నిచ్చలు భుజించు... - ఇక్కడ చద్దెన్నం దుష్టశీలం గలవారి ఆహారంగా పేర్కొనబడ్డది.

తెనాలి రామకృష్ణుడి పాండురంగ మహాత్మ్యం, చతుర్థాశ్వాసం, సుశీల కథలో కృష్ణుడే ఆమెను పరీక్షించటానికి ఆమె భర్త ఇంటలేని సమయంలో, కపట బ్రహ్మచారి వేషంలో వస్తాడు. చాలా ఆకలిగా ఉంది, అన్నంపెట్టమని అర్థిస్తాడు. అందుకామె తన ఇంట అప్పుడే వండిన అన్నం సిద్ధంగా లేదనీ చద్దెన్నం మాత్రమే ఉందనీ, దాన్ని అతిథికి వడ్డించడం సబబు కాదనీ అభ్యంతరం వ్యక్తం చేస్తుంది. కొద్దిక్షణాలు వేచివుంటే అన్నం వండివార్చి వడ్డిస్తాననీ చెబుతుంది. కానీ అతడు చద్దెన్నాన్నైనా తక్షణమే పెట్టమని ఒత్తిడి చేస్తాడు. ఈ సందర్భంగా వారిమధ్య కొంత సంవాదం జరుగుతుంది. తే. ...పులిసినది గల్గె నన్నంబు పోకయంత యొసఁగి క్షుత్తార్పు, వెస జల్ది మెసవనైన... తే. ...తొలుతనే వేడి నప్పుడు చలిది నీకు అనఘ! నేనెట్టు లిడుదాన నంటి... సీ. ...చాలునో చాలదో చలిదియు... క. ...ప్రాణాహుతి విహితంబుగ పర్యుషితంబున్... - ఇక్కడ అతిథులకు వడ్డించడం సభ్యతకాని ఆహారంగా చద్దెన్నం కనిపిస్తుంది.

పాలవేకరి కదిరీపతి: ఇతడు నాయకరాజుల యుగానికి చెందినవాడు. తన 'శుకసప్తతి'లోని ఒక కథలో ఒక పేదవాడు కట్టెలను కొట్టి తెచ్చి అమ్మడానికి అడవికి బయల్దేరుతున్నప్పటి వర్ణనలో ఇలా ఉంటుంది:చ. ...చిక్కమునన్ సొరకాయబుర్రలో జలిదియు నుంచి ...నరిగెన్ గహనంబునకై రయంబునన్- ఇక్కడకూడా చద్దెన్నం కష్టజీవుల ఆహారంగా పేర్కొనబడ్డది. చద్దెన్నాన్ని తయారు చేసే విధానాలు ప్రాంతాన్నిబట్టీ, కాలాన్నిబట్టీ మారు తూనే వున్నాయి. అయినా సాంప్రదాయ విధానం ఒకటి వున్నది. జర్నల్ అఫ్ ఎథ్నిక్ ఫుడ్స్, జనవరి 2016లో ప్రచురితమైన ఒక పరిశోధనాపత్రం ఇలాపేర్కొన్నది: రాత్రి మిగిలిన అన్నాన్ని చల్లార్చి, కొద్దిగా నీరూ, గంజితోపాటు, ముందురోజు పులిసిన తరవాణిని కొంచం కలిపి, 8-10గం.లపాటు నిల్వచేస్తారు. ఉదయాన్నే తింటారు. రాత్రిగానీ ఉదయాన్నేగానీ పెరుగూ, నీరుల్లీ, పచ్చిమిర్చీ మొదలైనవి కలుపుకొని గానీ, ఆవకాయలూ, అప్పడాలూ, వడియాలూ నంజుకొనిగానీ తినడం ఐచ్ఛికం. ఒకనాడు పాలూ పెరుగూ అన్ని ఆర్థిక స్థాయిలవారికీ అందుబాటులో ఉండేవి కావు. ఇప్పుడంటే కుక్కర్ల వాడకం వల్ల ఈ తరం వారికి గంజి తెలీదు. కానీ గంజి అనేది అన్నం వండేటప్పుడు లభించే అన్న సారం. ఇప్పటికీ, అప్పుడే వార్చిన గంజి తాగి పొలం పనులకు వెళ్తారు. కాబట్టి చద్దెన్నం అంటే పెరుగన్నం కాదు.పులిసిన అన్నాన్ని ఫెర్మెంటెడ్ రైస్ అంటారు. కిణ్వప్రక్రియలో అన్నంలోని క్రొవ్వులు క్షయకరణం చెంది, త్వరగా రక్తంలోకి శోషణ చెందే స్థితికి చేరుకుం టాయి. క్షయీకరణ చక్కెరలు, ఎమినో ఆమ్లాలూ, యాంటీ ఆక్సిడెంట్లూ ఏర్పడు తాయి. బి కాంప్లెక్స్, విటమిన్ కె, స్వల్ప పరిమాణంలో ఫాస్ఫరస్, సోడియం పొటాషియం, కాల్షియం, ఐరన్ ఉంటాయి. ముఖ్యంగా ప్రోబయోటిక్స్, అంటే ఆహారంగాలోనికి స్వీకరించదగిన సూక్ష్మజీవులు, వృద్ధి చెందుతాయి. కొద్దిపాటి ఇథనాల్ కూడా ఏర్పడి చద్దెన్నానికి స్వల్పంగా మత్తునిచ్చే లక్షణాన్ని కలిగి స్తుంది. తరవాణి ఏ 6-6.8గా ఉ ండి ఆమ్ల ధర్మాన్ని కలిగి ఉంటుంది. పులుపు వాసనకూ, రుచికి ఇదే కారణం. అందరికీ అందుబాటులో వుండి, ఆంధ్రుల సంస్కృతిలో భాగమూ, ఆరోగ్యప్రదమూ, బలవర్ధకమూ అయిన చద్దెన్నాన్ని నవనాగరికత పేరుతో అకారణంగా విస్మరించారు. ఉదయాన్నే చద్దెన్నం వినియోగాన్ని పునరుద్ధరించి ఆరోగ్యాన్నీ ఆనందాన్నీ పెంచుకోవాల్సిన అవసరం తెలుగువారికి వున్నది. తెలుగింటి చద్దెన్నం చిరకాలం వర్ధిల్లుగాక.

# లిఫ్టులను ప్రభుత్వమే నిర్వహించాలి!

నాగార్జున సాగర్ ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి నల్గొండ జిల్లాకు త్రాగునీరు, సాగునీరు ఎక్కువగా వచ్చే అవకాశం లేకుండా పోతుందని ప్రాజెక్టు నిర్మాణం జరుగుతున్న మొదట్లోనే నల్లగొండ జిల్లా ప్రజలు, అఖిలపక్ష నాయకులు ప్రభుత్వాన్ని నిలదీ శారు. ఆ క్రమంలో ప్రభుత్వం నల్లగొండ జిల్లాకు ఎడమ కాల్వపై ప్రత్యేకంగా లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంలు ఏర్పాటు చేసి లక్ష ఎకరాలకు నీళ్ళు అందిస్తామని హామీ ఇచ్చింది. ఆ లిఫ్టులు కూడా ప్రాజెక్టులో అంతర్భాగంగా ప్రభుత్వమే నిర్వహిస్తుందని తెలియపరిచారు. కానీ అది నేటికీ పూర్తి స్థాయిలో అమలు కాకపోవడం వల్ల లిఫ్టుల ఆయకట్టు రైతులు నష్టపోతూనే ఉన్నారు.ప్రభుత్వం లిఫ్టులు ఏర్పాటు చేయటానికి ముందుకు రాకపోవడం వలన రైతులే స్వయంగా 1970లో కో-ఆపరేటివ్ సొసైటీలు ఏర్పాటు చేసుకొని భూములు బ్యాంకుల్లో కుదువ పెట్టి అప్పులు తీసుకుని 18 లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంలు చేపట్టి 1980-81 వరకు నడిపించారు. తర్వాత వీటిని నిర్వహించడం తమ వల్ల కాదనీ, ప్రభుత్వమే నిర్వహించాలనీ పెద్ద ఎత్తున రైతులు ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొచ్చారు. దాని ఫలితంగా ఆనాటి ప్రభుత్వం ఐడీసీ డిపార్ట్‌మెంట్‌కు ఆ లిఫ్టుల నిర్వహణ బాధ్యతను అప్పగించింది. తర్వాత కాలంలో అంచెలంచెలుగా మొత్తం 54 లిఫ్టులు ఎడమ కాల్వపై ఐడీసీ ద్వారా ఏర్పాటు చేశారు. ఆనాడు లిఫ్టులకు కరెంటు సప్లై సరిగ్గా లేక సగం ఆయకట్టుకు కూడా నీళ్ళు అందని పరిస్థితి ఏర్పడింది.అలాంటి పరిస్థితుల్లో రైతుల ఇబ్బందులను గమనించి నాగార్జున సాగర్ నుండి నడిగూడెం మండలంలో ఉన్న చివరి లిఫ్టు వరకూ రైతులందరినీ వెంట తీసుకొని 2007లో సీపీఎం పాదయాత్ర నిర్వహించింది. నాతో పాటు నంద్యాల నర్సింహారెడ్డి, నోముల నర్సింహయ్య, మరికొంత మంది నాయకులూ పాల్గొన్న ఈ పాదయాత్ర వారం రోజుల పాటు సాగింది. ఇది ప్రభుత్వం మీద బలమైన ఒత్తిడి కలుగజేసింది. ఫలితంగా... సెపరేట్ ఫీడర్ లైన్ నిర్మాణం జరిగి 18 గంటలు కరెంట్ సప్లై అయ్యే విధంగా ఏర్పాటు జరిగింది. అయినా తర్వాత కాలంలో ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా లిఫ్టులు నడవలేని పరిస్థితి వచ్చింది.2013-14లో నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఆధునికీ కరణ పనులకు వరల్డ్ బ్యాంక్ అందించిన 4 వేల కోట్లలో రూ. 100 కోట్లు కేటా లిఫ్టుల మరమ్మతులకు కేటాయించారు. ఈ నిధులతో 50 శాతం పనులు మాత్రమే చేపట్టి వదిలేశారు. తర్వాత లిఫ్టుల నిర్వహణ బాధ్యతను ఎన్‌ఎస్‌పీ డిపార్ట్‌మెంట్‌కు, తర్వాత ఐబీ డిపార్ట్‌మెంట్‌కు అప్పగించారు. బాధ్యత ఏ శాఖకు ఇచ్చినా శాశ్వత సిబ్బందిని మాత్రం నియమించలేదు. పైగా ఐబీ శాఖకు ఈ లిఫ్టులపై కనీస అవగాహన లేదు. ఈనాడు ఈ లిఫ్టులన్నీ పరిశీలిస్తే మోటార్లు, స్టార్టర్లు, కాల్వలు, తూములు దెబ్బతిని రైతులు నడపలేని పరిస్థితి ఏర్పడింది. కేసీఆర్ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సందర్భంలోనూబీ 2014, 2018 ఎన్నికల ప్రచార సభల్లోనూబీ వారి ఎన్నికల మ్యానిఫెస్టోలో సాగర్ ఎడమ కాల్వపై ఉన్న లిఫ్టులన్నింటినీ ప్రాజెక్టులో అంతర్భాగంగా ప్రభుత్వమే నడిపిస్తుందని



హామీ ఇచ్చారు. కానీ అమలు మర చారు. నాగార్జున సాగర్ ఎడమ కాల్వపై ఉన్న లిఫ్టులను ప్రభుత్వమే నడిపించాలి. యుద్ధ ప్రాతిపదికపైన మరమ్మతులు చేపట్టాలి. బావుల, కాల్వల పూడికలుబీ తూములు, మోటార్లు, షట్టర్లు, ప్యానల్ బోర్డులు, పంపులు, పైప్ లైన్స్ తదితర పనులు చేపట్టాలి. లిఫ్టుల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని నియమించాలి. లిఫ్టుల నిర్వహణ బాధ్యత ఐడీసీకి అప్పజెప్పాలి.

# అధిక సాంద్రతలో పత్తి పంట వేసుకుని ఆదాయాన్ని పెంచుకోవాలి

## అవగాహన సదస్సు నిర్వహించిన డా.రాజేశ్వర్ నాయక్



బెల్లంపల్లి జూన్ 27 ప్రజా పాలన ప్రతినిధి: పత్తి పంటలో కూలీల కొరత ఎదుర్కొనేందుకు, ప్రతి రైతులు ఆదాయ మార్గానికి పెంచుకోవడానికి అధిక సాంద్రతలో పత్తి పంట వేసే విధానాన్ని రైతులను ప్రోత్సహించడం జరుగుతుందని, అందులో భాగంగానే అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని, బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్, రాజేశ్వర్ నాయక్ తెలిపారు. సోమవారం స్థానిక కృషి విజ్ఞాన కేంద్రం లో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి ఆధ్వర్యంలో పత్తి పంటలో కూలీల కొరతను ఎదుర్కోవడానికి మరియు పత్తి రైతుల ఆదాయాన్ని పెంపొందించడానికి అధిక సాంద్రతలో పత్తి పంట వేసే విధానాన్ని ప్రోత్సహించడం జరుగుతుందని. ఇందులో భాగంగా మంచిర్యాల మరియు కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాల రైతులను ఈ దిశగా ప్రోత్సహించడం జరుగుతుందని. గత వారం స్థానిక రైతులు కృషి విజ్ఞాన కేంద్రం వారి సలహాతో అధిక సాంద్రతలో పత్తి పంట వేయగా అద్భుతమైన రీతిలో మొలకెత్తడం జరిగిందని. అదేవిధంగా బొప్పారం మరియు బెల్లంపల్లి శివారు గ్రామంలో రైతులకు అధిక సాంద్రతలో పత్తి పంట యొక్క ఆవశ్యకతను మరియు ఉపయోగాలను గురించి తెలియజేయడం తో పాటు, ఉచితంగా విత్తనాలు కూడా అందించడం జరిగిందని తెలిపారు. ఇప్పటివరకు బెల్లంపల్లి మరియు నెన్నెల మండలాలలో నలభై ఎకరాల పైబడి అధిక సాంద్రత పత్తిపంటను వేయడం జరిగిందని,ఇప్పటి వరకు అవలంబిస్తున్న విధానంలో ఎకరానికి 7 నుండి 8 వేల పత్తి మొక్కలు ఉంటే అధిక సాంద్రత పద్ధతిలో దాదాపు 25 వేల వరకు మొక్కలు ఉండే అవకాశం ఉందని, ఇప్పటివరకు పాటిస్తున్న పద్ధతిలో కాకుండా వరుసల మధ్య దూరాన్ని 60 నుండి 90 సెంటీమీటర్లు ఉంచి మొక్కల మధ్య దూరాన్ని దాదాపు 10- 20 సెంటిమీటర్లుగా చేయటం వల్ల ఒక మీటరు పొడవుకి 8 నుండి 10 మొక్కలను వచ్చేలా చూసుకుని పంట సాంద్రతను పెంచు కోవడం వల్ల అధిక దిగుబడులను పొందే అవకాశం ఉందని తెలిపారు. అధిక సాంద్రతలో పత్తి పంట వేసి అధిక దిగుబడులు పొందడానికి వ్యవసాయ విశ్వవిద్యాలయ రకం ( ఎబిడి- 39) ఎన్. సి. యస్. 2778, ఇప్పటికే మార్కెట్లో ఉన్న వివిధ రకాలైన ప్రైవేట్ హైబ్రిడ్ విత్తనాలను (విన్నర్, సిరి, సూరత్, రాజత్ మరియు పివికే -081) నూతన యాజమాన్య పద్ధతులు ఉపయోగించి వాడుకోవచ్చని తెలిపారు, ఒకేసారి ఏరటం సాధారణంగా పత్తి పంటలో పత్తి చేతికి వచ్చిన తర్వాత 2 నుంచి 3 సార్లు ఏరడం జరుగుతుంది. కానీ అధిక సాంద్రతలో వేసిన పత్తిలో పంట మొత్తాన్ని ఒకేసారి ఏరుకోవడం వల్ల, కూలీల శ్రమ తగ్గి, పంట కోసం అయ్యే ఖర్చు కూడా తగ్గుతుందని. పంట మొత్తం ఒకేసారి చేతికి రావడానికి, మేపిక్వాట్ క్లోరైడ్ అనే రసాయనాన్ని పత్తి పంటపై 40 నుండి 60 రోజుల్లో ఒకసారి మరియు 70 నుండి 80 రోజుల్లో మరోసారి పిచికారి చేయాలని అన్నారు. పూత దశలో లీటరు నీటికి 1.5 మిల్లీలీటర్ల రసాయనాన్ని వినియోగించగా కాయదశలో లీటరు నీటికి 2 మిల్లీ లీటర్ల రసాయనాన్ని వినియోగించాలని. ఈ విధంగా పంట సరళిని ఒకేసారి ఏరుకునే విధంగా పంటను మార్చుకొని అధిక దిగుబడులను పొందవచ్చని. దీనివల్ల ఎకరానికి 7 నుండి 8 క్వింటాలు పండే ప్రత్తి పంటను 13 నుంచి 15 క్వింటాళ్ల దిగుబడికి పెంచుకునే అవకాశం ఉందని తెలిపారు.

అధిక సాంద్రత పద్ధతిలో పత్తి పంట తొందరగా మరియు ఒకేసారి చేతికి రావడం వల్ల నవంబర్ లేదా డిసెంబర్ నెలలోనే పత్తి ఏరి వేయడం జరుగుతుంది. దీనివల్ల గులాబిరంగు పురుగు ఉధృతి తగ్గడమే కాకుండా తొందరగా పత్తి పంట ముగియడం వల్ల రెండవ పంట అయిన పప్పు ధాన్యాలు వేసుకోవడానికి అనుకూలంగా ఉంటుందని, అధిక సాంద్రతలో పత్తి పంట పండించి యాంత్రీకరణ ద్వారా ఒకేసారి తీసివేయడం వల్ల నేడు వ్యవసాయ రంగంలో ఎదుర్కొంటున్న అతి పెద్ద సమస్య అయినా కూలీల కొరత కూడా తగ్గుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఆసిఫాబాద్ జిల్లా రైతులు పాల్గొన్నారు.

## బురద రోడ్డుగా మారిన లడక బజార్ సిమెంట్ రోడ్డు




మధిర రూరల్ జూన్ 27 ప్రజాపాలన ప్రతినిధి పట్టణంలోని లడక బజారు లోని సిమెంటు రోడ్డు బురద రోడ్డు గా మారడంతో ప్రజలు రాకపోకలు కొనసాగించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మిషన్ భగీరథ పైప్ లైన్ వేసేందుకు మిషన్ భగీరథ సిబ్బంది గుంటలు తీసి పైపులైన్ వేశారు. ఈ క్రమంలో మట్టి మొత్తం రోడ్డు పైనే వదిలేసి తూతూమంత్రంగా పనులు చేసి వెళ్ళిపోయారు. మట్టి మొత్తం సిమెంట్ రోడ్డు పైనే ఉండిపోవడంతో గత రాత్రి కురిసిన వర్షానికి రోడ్డు మొత్తం బురదమయం కావటంతో ప్రజలు నడవలేని పరిస్థితి నెలకొంది.మధిర పట్టణంలో మిషన్ భగీరథ అధికారులు ఇష్టా ను సారంగా పనులు చేస్తూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఈ పనులను పర్యవేక్షించి చేయాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో మిషన్ భగీరథ సిబ్బంది బాధ్యతారహితంగా వ్యవహరిస్తూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. పట్టణంలో ఏ రహదారిలో కూడా మిషన్ భగీరథ అధికారులు పైపులైను నిబంధన ప్రకారం వేయటం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పైపులైను వేసేందుకు ధ్వంసం చేసిన రహదారులను నిర్మించాల్సిన మిషన్ భగీరథ కాంట్రాక్టర్ ఎక్కడ కూడా వెంటనే రహదారులు పునర్నిర్మాణం చేయటం లేదు మున్సిపాలిటీ అధికారులు స్పందించి సిమెంట్ రోడ్ పైన ఉన్న మట్టిని తొలగించి, ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## తెగిపోయిన గొర్రెపల్లి కొత్త చేరువుకు మరమ్మత్తు పనులు ప్రారంభం



మల్లాపూర్, జూన్ 27 (ప్రజాపాలన ప్రతినిధి) మల్లాపూర్ మండలం గొర్రెపల్లి గ్రామ కొత్త చెరువు పోయిన వర్షాకాలం కురిసిన భారీ వర్షాలకు 2చోట్ల పూర్తిగా తెగిపోయింది. చెరువుకు తూర్పు వైపున తెగిపోయిన చోట సుమారు 200 మీటర్ల దూరం పొడవునా లెవెలింగ్ డౌన్ సమస్య కూడా ప్రధాన అంశం, కావున అట్టి చెరువు కట్టకు సంబంధించిన అన్ని మరమ్మత్తు పనులను వెంటనే పూర్తి చేయాలని స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశానుసారం సోమవారం చెరువు కట్ట మరమ్మత్తు పనులను జెడ్పిటిసి సందిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎంపిపి కాటిపల్లి సరోజన ఆదిరెడ్డి, ఎఎంసి చైర్మన్ కదుర్క నర్సయ్య కలిసి పనులను ప్రారంభించారు. జెడ్పిటిసి మాట్లాడుతూ వ్యవసాయ పనులు ప్రారంభం అవుతున్న సమయంలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సదరు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కొంపల్లి సరోజన రాజ విష్ణు, తహసీల్దార్ రవీందర్, ఏలేటి వెంకటరెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిపథ్ ను వెంటనే రద్దు చేయాలి: జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ



మంచిర్యాల బ్యూరో, జూన్ 27, ప్రజాపాలన: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అగ్నిపథ్ ను వెంటనే రద్దు చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ డిమాండ్ చేశారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబి చౌరస్తాలో సత్యాగ్రహ దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అగ్నిపథ్ వల్ల భారత ఆర్మీ వ్యవస్థ బలహీన పడుతుందన్నారు. అగ్నిపథ్ పథకం అనేది సైనికులను అవమాన పరిచేలా ,యువత భవిష్యత్ నిర్వీర్యం చేసేలా ఉందని మండిపడ్డారు. 16 ఏళ్ళు పనిచేసే ఆర్మీలో నాలుగేళ్ల విధానం సరికాదన్నారు. వెంటనే అగ్నిపథ్ ను రద్దు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## సైనిక ఆర్థిక వనరులను తగ్గించేందుకే అగ్నిపథ్

### కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్



వికారాబాద్ బ్యూరో జూన్ 27 ప్రజా పాలన : సైనిక పరంగా ఆర్థిక వనరులను తగ్గించేందుకే అగ్నిపథ్ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం తెచ్చిందని కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ విమర్శించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ముందు భాగంలో అగ్నిపథ్ పాలసీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్థ సుధాకర్ రెడ్డి అధ్యక్షతన ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ భారత దేశ సైనికులు అవమానపరుస్తూ ఆర్మీ అభ్యర్థులకు అన్యాయం చేస్తూ యువత భవిష్యత్తును నిర్వీర్యం చేసే అగ్నిపథ్ పథకాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశ రక్షణకు ఉపయోగపడే సైనికులను శాశ్వత నియామకాలు చేపట్టాలని హితువు పలికారు. నాలుగు సంవత్సరాల కాలం పూర్తిగా విధులు నిర్వహించిన తర్వాత ఇంటికి వెళ్లాల్సిన దుస్థితి అగ్నిపథ్ ద్వారా వస్తుందని హెచ్చరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రైవేటీకరణకు మొగ్గు చూపడం అన్యాయమని స్పష్టం చేశారు. దేశ రక్షణకు నైపుణ్యముతో శిక్షణ పొందిన సైనికులకు పని కల్పించకపోతే ఉంటే వారు అసాంఘిక కార్యకలాపాల వైపు వెళ్ళరా అని ప్రశ్నించారు. దేశ రక్షణకు ఉపయోగపడే సైనికులను వాచ్మెన్ గా నియామకం చేస్తామని బీజేపీ ముఖ్యమంత్రి చెప్పడం హాస్యాస్పదం విమర్శించారు. భారతీయ జనతా పార్టీ ఉనికి కోసం దేశ రక్షణ వ్యవస్థను వాడుకోవడం అవివేకమని దెప్పిపొడిచారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ అర్థ సుధాకర్ రెడ్డి ఇ వికారాబాద్ ఎంపీపీ చంద్రకళ మాజీ జెడ్పిటిసి మైపాల్ రెడ్డి కౌన్సిలర్లు వేణుగోపాల్ మురళి కాంగ్రెస్ కార్యకర్తలు సంతోష్ గౌడ్ వాజిద్ కమాల్ రెడ్డి చాపల శ్రీనివాస్ ముదిరాజ్ చామల రఘుపతి రెడ్డి మున్సిపల్ మాజీ చైర్మన్ సత్యనారాయణ పెండ్యాల అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## పరిమితికి మించి వాహనాల్లో ఎక్కిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు: నెన్నెల ఎస్ఐ రాజశేఖర్



బెల్లంపల్లి, జూన్ 27 , ప్రజా పాలన ప్రతినిధి: వాహనాలకు ఫిట్నెస్ ప్వనిసరిగా ఉండాలని, పరిమితికి మించి విద్యార్థులను వాహనాల్లో తరలిస్తే చర్యలు తప్పవని నెన్నెల ఎస్ ఐ, రాజశేఖర్ వాహనదారులను హెచ్చరించారు.బెల్లంపల్లి పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో సోమవారం నెన్నెల" టి" రోడ్డు వద్ద ఎస్సై ఎస్. రాజశేఖర్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి మండల కేంద్రానికి మరియు బెల్లంపల్లి కి, వెళ్ళే స్కూల్ వాహనాలను తనిఖీ చేశారు. వాహనదారుల వద్ద పత్రాలను పరిశీలించి, సరిఅయిన పత్రాలు లేని వారికి ఈ- చాలన్స్ విధించారు. విద్యార్థులను స్కూల్ కి తరలించే వాహనాలు పరిమితికి మించిన విద్యార్థులను తరలించవద్దని, ఆటోలకు, ముందు సీట్లలో పిల్లలను ఎక్కించరాదని. స్కూల్ బ్యాగ్ లను ఆటోలకు ఇరువైపుల తగిలించకూడదని, అతి వేగంగా వెళ్లరాదని తెలిపారు, వర్ష కాలంలో వాహనాలు అదుపుతప్పే ప్రమాదం ఉన్నది కాబట్టి జాగ్రత్తగా వెళ్లాలని, వాహనాల ఫిట్నెస్ కండిషన్ చెక్ చేసుకోవాలని సూచించారు.స్కూల్ యాజమాన్యాలు విద్యార్థులకు సరిపడా వాహనాలను సమకూర్చాలని, లేనియెడల వాహన యాజమానుల మీద, స్కూల్ యాజమాన్యాల పై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేసిన యువనేత బీపీ నాయక్

### ఎంత ఎత్తుకు ఎదిగినా తన చదువుకున్న మూలాలను మరిచిపోని నేత



బోనకల్, జూన్ 27 ప్రజా పాలన ప్రతినిధి: మండలంలోని లక్ష్మీపురం గ్రామ ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్న నిరుపేద విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను యువనేత బీపీ నాయక్ అందజేశారు. సోమవారం లక్ష్మీపురం ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న బిజెపి నాయకులు జంపాల రవి, కాలసాని పరశురామ్, భూక్య రమేష్ నాయక్ లు మాట్లాడుతూ ఎన్నారై బీపీ నాయక్ ను స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత ఉద్యోగాలు చేసే అందరూ గ్రామీణ ప్రాంతాల పాఠశాలలకు చేయూతనివ్వాలని, తను చిన్నతనం నుండి పేదరికంలో పెరుగుతూ గిరిజన హాస్టళ్లలో చదువుకొని తన ఉన్నత భవిష్యత్ కు బాటలు వేసుకున్నారని, ఎంతోమందికి రోల్ మోడల్ గా ఉన్నారని విద్యార్థులందరూ నాయక్ ను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, రిపోర్టర్ యంగాల గౌతమ్, గుగులోత్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిపథ్‌ను రద్దు చేయాలని బెల్లంపల్లిలో నిరసన దీక్ష



బెల్లంపల్లి జూన్ 27 ప్రజా పాలన ప్రతినిధి: కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన "అగ్నిపథ్ " ను వెంటనే రద్దు చేయాలని బెల్లంపల్లి లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం పార్టీ కార్యాలయం ముందు పార్టీ శ్రేణులు నిరసన దీక్ష చేపట్టారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు కంకటీ శ్రీనివాస్, అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆదేశానుసారం, రాష్ట్ర నాయకులు రేవంత్ రెడ్డి, మంచిర్యాల జిల్లా అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్సాగర్ రావుల పిలుపు మేరకు నిరసన దీక్ష చేపట్టామని వారు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశానికి రక్షణ బలగాలను అందించేందుకు, తగిన పరీక్షలు నిర్వహించి, శిక్షణ ఇచ్చి సర్వీస్ అయిపోయేంత వరకు దేశ రక్షణ కోసం వారి సేవలను వినియోగించుకునే అవకాశం ఉండగా, కేంద్ర బిజెపి ప్రభుత్వం, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు రంగానికి అప్పగించినట్లు, రక్షణ రంగాన్ని కూడా ప్రైవేటు వారికి అప్పగించేందుకు, నాలుగు సంవత్సరాల కాలపరిమితితో, పరీక్షలు నిర్వహించి రిక్రూట్ చేసుకోవడం, చేసుకున్న వారిని నాలుగు సంవత్సరాల అనంతరం ఇంటికి తిరిగి పంపించడం, దేశ చరిత్రలో గతంలో ఎన్నడూ లేదని, ఈ పథకాన్ని వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.గతంలో తెచ్చిన నల్ల చట్టాలను ప్రజలకు వ్యతిరేకంగా, రైతులకు వ్యతిరేకంగా, చేసిన న చట్టాలను వెనక్కి తీసుకోవాలంటూ చేసిన పోరాట ఫలితంగా ప్రభుత్వం రద్దు చేయక తప్పలేదని, అగ్నిపత్ పథకాన్ని కూడా వెంటనే రద్దు చేయాలని, చేసే వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ చిలుముల శంకర్, పార్టీ పట్టణ అధ్యక్షుడు కంకటి శ్రీనివాస్, తొంగల మల్లేష్, ఎండి, నయిమ్, కౌన్సిలర్లు బండి ప్రభాకర్ ,మాజీ కౌన్సిలర్లు సతీష్, శ్రీనివాస్, రొడ్డ శ్యామ్,మహిళా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు రోడ్డ శారద, గాదం శ్రీనివాస్, ఎనగందుల వెంకటేష్, కొలిపాక శ్రీనివాస్, పార్టీ యూత్, విద్యార్థి , మహిళ, కార్మిక సంఘాల నాయకులు, పాల్గొన్నారు.

## సివరేజ్ పైప్ లైన్ పనుల పరిశీలించిన కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు



మేడిపల్లి, జూన్ 27 (ప్రజాపాలన ప్రతినిధి) :రామంతాపూర్ డివిజన్ ఎండోమెంట్ కాలనీలో రూ 15 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సివరేజ్ పైప్ లైన్ పనులను స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు పరిశీలించారు. అలాగే స్థానికుల ఫిర్యాదుమేరకు రాజేంద్ర నగర్, భూగర్భ డ్రైనేజీ పైపులైను పనులను కూడా పరియవేక్షించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బండారు వెంకట్ రావు, డివిజన్ ప్రధాన కార్యదర్శి నారాయణ దాసు, తాళ్ల బాల కృష్ణ గౌడ్, దయాకర్ రెడ్డి, నగరాజ్ యాదవ్, నరసింహ రావు, నిశాంత్, వాటర్ వర్క్స్ ఇన్స్పెక్టర్ కిషన్, వర్క్ ఇన్స్పెక్టర్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## విత్తన దుకాణాలపై తనిఖీలు చేపట్టిన వ్యవసాయ శాఖ..





పాలేరు జూన్ 27 ప్రజాపాలన ప్రతినిధి :నేలకొండపల్లి మండలం నందు విత్తనముల దుకాణములను కే నారాయణరావు మండల వ్యవసాయ అధికారి, నెలకొండపల్లిలో తనిఖీ చేయుటం జరిగింది. ఈ కార్యక్రమంలో జి. స్రవంతి రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు. ఈ తనిఖీలో డీలర్ల వద్ద గల స్టాక్ రిజిస్టర్లు మరియు నిల్వలను పరిశీలించినారు. అదే విధంగా ప్రతి డీలరు ఆత్వీకృత కంపెనీల నుండి నాణ్యమైన విత్తనాలను తెప్పించి విక్రయించాలని ఆదేశించినారు. అదేవిధంగా ప్రతీ డీలరు స్టాక్ వివరాలు ప్రతీ రోజూ నమోదు చేయాలని తెలియచేసినారు. ప్రతీ డీలరు రైతుకు తప్పని సరిగా బిల్లు ఇవ్వాలని ఆదేశించినారు. విత్తనముల విక్రయంలో ఎటువంటి అవకతవకలకు పాల్పడినా చట్టరిత్యా చర్యలు తీసుకొనబడతాయని ఆదేశించినారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ రాఘవయ్య, మరియు సిబ్బంది. మజీద్, సైదయ్య, శ్రీనివాసదాసు వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## పంచాయతీ నిధులు స్వాహా పై విచారణ చేపట్టాలి కలెక్టర్ కు వినతి ...



పాలేరు జూన్ 27 ప్రజాపాలన ప్రతినిధి :ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లోని మోటాపురం గ్రామ పంచాయతీ లో నిధుల వినియోగం పై విచారణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ కు గ్రామానికి చెందిన సొసైటీ మాజీ డైరెక్టర్ రావెళ్ల కృష్ణారావు సోమవారం ఫిర్యాదు చేశారు. పంచాయతీ తీర్మానాలు లేకుండానే బిల్లులు డ్రా చేశారని, నోట్ ఫైల్స్ పై సంతకాలు చేయకుండా డ్రా చేశారని ఆరోపించారు. నిధులు డ్రా చేసే విషయంలో నిబంధనలు పాటించలేదని. కార్యదర్శి బాధ్యతలు విస్మరించారని ఆరోపించారు. నిధులు దుర్వినియోగం జరిగిందని వాటిపై విచారణ నిర్వహించి తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు.

# అగ్నిపద్ పథకానికి వ్యతిరేకంగా సత్యాగ్రహ దీక్ష



మధిర జూన్ 27 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో సోమవారం నాడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోకేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన అగ్నిపద్ పథకానికి వ్యతిరేకంగా ఏఐసీసీ మరియు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మల్లుభట్టి విక్రమార్క ఆదేశాల మేరకు మధిర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు ఆర్వి కాంప్లెక్స్ ఎదురుగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. రక్షణ రంగంలో కాంట్రాక్ట్ పద్ధతులు ఉద్యోగాలు ఇవ్వటం దేశ రక్షణకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉన్నందున అగ్నిపథ్ పథకాన్ని వెంటనే రద్దు చేయాలని దేశ వ్యాప్త ఆందోళనలో భాగంగా ఈ రోజు మధిర పట్టణం లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టామని అన్నారు.. వెంటనే అగ్నిపథ్ పథకాన్ని రద్దు చేయాలని మరియు పాత పద్ధతిన ఆర్మీ ఉద్యోగాల నియామకం చేపట్టాలి అన్నారు.. ఈ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురంశెట్టి కిషోర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ గుప్తా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు దారా బాలరాజు, ముదిగొండ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమ్మినేని రమేష్ బాబు,చింతకని మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు, బి బ్లాక్ అధ్యక్షుడు కన్నె బోయిన గోపి యాదవ్, ఎర్రుపాలెం మండల ఉపాధ్యక్షుడు బండారు నర్సింహారావు, మధిర మున్సిపాలిటీ కౌన్సిలర్లు కోన ధని కుమార్, మునుగోటి వెంకటేశ్వరరావు, సర్పంచులు పులిబండ్ల చిట్టిబాబు, మదర్ సాహెబ్, మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు,బొమ్మకంటి హరిబాబు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి కాంగ్రెస్ పట్టణ నాయకులు పారుపల్లి విజయకుమార్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్, మండల ఐఎన్టియుసి అధ్యక్షుడు కోరం పల్లి చంటి, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర్ రెడ్డి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ ఫయాజ్, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్, పట్టణ ఐఎన్టియుసి అధ్యక్షుడు షేక్ బాజీ, బీసీ సెల్ అధ్యక్షుడు బిట్ర ఉద్దండయ్యా, పట్టణ ఐఎన్టియుసి మహిళా అధ్యక్షురాలు మైలవరపు లక్ష్మీ స్వాతి, పట్టణ డివిజన్ కమిటీ అధ్యక్షులు బానోతు రమణ నాయక్,మాగం ప్రసాద్, రామా రావు, ఆదిమూలం శ్రీనివాసరావు, తలపుల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు డేవిడ్,నిడమనూరి వంశీ, పత్తే పరపు సంగయ్యా, సత్యనారాయణ రెడ్డి, ఆవుల కిరణ్, కరీముల్లా, కొంగాల ప్రసాద్, రబ్బానీ,ఇబ్రహీం,సజ్జ ప్రసాద్ పుట్ట పుల్లారావు పాల్గొన్నారు.

## ఘనంగా ఆత్మీయ వీడ్కోలు ఇచ్చిన సర్కిల్ పోలీస్ శాఖ



మధిర జూన్ 27 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం నాడు టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ గా బాధ్యతలను పూర్తిచేసిన ట్రైనీ ఐపీఎస్ అధికారి సంకీర్త్మధిర సిఐ వడ్డేపల్లి మురళి ఆధ్వర్యంలో ఘనంగా ఆత్మీయ వీడ్కోలు ఇచ్చిన పోలీసులుమధిర టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ గా ఏప్రిల్ 4న బాధ్యతలు స్వీకరించిన ట్రైనీ ఐపీఎస్ అధికారి సంకీర్త్ విజయవంతంగా బాధ్యత పూర్తి చేశారు. సంకీర్త్ ఎస్ హెచ్ ఓగా ట్రైనింగ్ పూర్తయిన సందర్భంగా ఆదివారం రాత్రి సర్కిల్ కార్యాలయంలో సీఐ వడ్డేపల్లి మురళి ఆధ్వర్యంలో సంకీర్త్ కి ఘనంగా ఆత్మీయ వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టౌన్ రూరల్ ఎస్ఐలు సతీష్ కుమార్ నరేష్ పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన తుమ్మలపల్లి రమేష్..



తల్లాడ, జూన్ 27 (ప్రజాపాలన న్యూస్): తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన గొడ్ల వెంకటయ్య(ఎర్ర), వెంకటమ్మ దంపతులకు కుమారుడు నరేష్ శిల్పాల వివాహం సోమవారం గ్రామంలో జరిగింది. ఈ వివాహ వేడుక కార్యక్రమానికి టిఆర్ఎస్ పార్టీ తల్లాడ మండల నాయకులు తుమ్మలపల్లి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. నిండు నూరేళ్ల పిల్లాపాపలతో ఉండాలని దీవించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట డాక్టర్ సోంపోగు బాపూజీ, గొడ్ల వెంకటి, ఇస్సాకు, బాబు, జనార్దన్ ఉన్నారు.

## అధిక వడ్డీలకు డబ్బులు వసూలు చేస్తున్న వారిపై కేస్ నమోదు చేసిన కోరుట్ల పోలీసులు



కోరుట్ల, జూన్ 27 (ప్రజాపాలన ప్రతినిధి): కథలాపూర్ మండలం తాండ్రియాల కు చెందిన మామిడిపల్లి తిరుపతి, రమ భార్యా భర్తలు ప్రజల అవసరాల నిమిత్తం వడ్డీ కి ఇస్తూ, వారిని వేధిస్తూ అధిక వడ్డీ 10% నుండి 30% వరకు అధిక వడ్డీలు వసూలు చేస్తున్నారని సమాచారం తో కోరుట్ల సీఐ రాజశేఖర్ రాజు ఆద్వర్యం లో పోలీసులు వారి ఇంటిపై దాడి చేయగా, వారి వద్ద నుండి సుమారు ? 1 కోటి 30 లక్షల రూపాయల విలువగల ప్రాంసరీ నోట్లు, పలు బ్యాంక్ లకు చెందిన బ్లాంక్ చెక్కులు, బాండ్ పేపర్లు,15 తులాల బంగారు ఆభరణాలు, ఖాతా బుక్కు లు, స్వాధీనం చేసుకొని కేస్ నమోదు చేశారు. ఈ సందర్భంగా కోరుట్ల సీఐ రాజశేఖర్ రాజు మాట్లాడుతూ ప్రజలు వారి అవసరాల నిమిత్తం, నిబంధనలకు విరుద్ధంగా డబ్బులు వడ్డీ ఇస్తూ వ్యాపారులు వారిని వేధిస్తూ అధిక వడ్డీ లు వసూలు చేస్తు, వారిని మరింత అప్పుల ఊబి లోకి లాగుతున్నరని, ఇటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకొంటామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశం లో కోరుట్ల ఎస్సై లు సతీష్, శ్యామ్ రాజ్, కథలాపూర్ ఎస్సై రజిత, పోలీస్ సిబ్బంది పురుషోత్తం, మదన్ లాల్, కీర్తి లు పాల్గొన్నారు.

## దౌరిశెట్టి సత్యమూర్తి ఇద్దరు కూతుళ్ళ ఆచూకీ లభ్యం

### వికారాబాద్ జిల్లా ఎస్పి కోటిరెడ్డి



వికారాబాద్ బ్యూరో జూన్ 27 ప్రజాపాలన : దౌరిశెట్టి సత్యమూర్తి తన ఇద్దరు కూతుళ్ళతో శుక్రవారం అజ్ఞాతంలోకి వెళ్తున్నట్లు ఒక ఎమోషనల్ వీడియోను సోషల్ మీడియాలో అప్లోడ్ చేశారని వికారాబాద్ జిల్లా ఎస్పి కోటిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మిస్సింగ్ ఐన తన భార్య అన్నపూర్ణను 48 గంటలలో పోలీసులు ఛేదించి తన భార్య జాడను కనిపెట్టాలని సూచించారని పేర్కొన్నారు. దౌరిశెట్టి, ఇద్దరు కూతుళ్ళతో సహా ఆత్మహత్య చేసుకొని అట్టి లొకేషన్ ను షేర్ చేస్తాము అని చెప్పడం జరిగింది. ఇట్టి విషయంలో తాండూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి అతని ఫోన్ సిగ్నల్స్ మరియు వాహనం జాడ ద్వారా శంషాబాద్ ఎయిర్పోర్టుకు పోలీసు సిబ్బంది వెళ్లారు. అక్కడి పోలీసు సిబ్బంది సహాయంతో వారు అక్కడి నుండి ముంబై వెళ్ళినట్లు గుర్తించి అక్కడి నుండి వారణాసి వెళ్ళినట్లు తెలుసుకోవడం జరిగింది. వారణాసికి ప్రత్యేక బృందాలను పంపించి అక్కడ దర్యాప్తు చేసి ఒక హొటల్ లో వారి జాడను కనుకోవడం జరిగింది. దౌరిశెట్టి సత్యమూర్తిని మరియు ఆయన ఇద్దరు కూతుర్లను త్వరలోనే తాండూర్ కు తీసుకొని వస్తాం అని ఎస్పి తెలిపినారు.

## అగ్నిపథ్ స్కీమ్ ను రద్దు చేయాలి: కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు




కోరుట్ల, జూన్ 27 (ప్రజాపాలన ప్రతినిధి):ఏఐసీసీ మరియు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వం అదేశాల మేరకు కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు సూచనలతో కోరుట్ల నియోజకవర్గం కేంద్రంలో కొత్త బస్ స్టాండ్ వద్ద గల డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ సత్యాగ్రహదీక్ష చేపట్టడం జరిగింది. మోడీ ప్రభుత్వం ఆలోచన లేకుండా, సంప్రదింపులు గానీ, చట్ట సభల్లో ఎటువంటి చర్చ జరపకుండా త్రివిధ దళాల కోసం తీసుకువచ్చిన అగ్ని పథ్ స్కీమ్ తక్షణమే వెనక్కి తీసుకుని ఎప్పటిలాగే పాత పద్ధతిలో త్రివిధ దళాల నియమాకాలు జరపాలని కోరుతూ కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ పక్షాన కోరడం జరిగింది. త్రివిధ దళాల్లో చేరి ప్రాణాలకు తెగించి దేశ రక్షణ కోసం పోరాడుతున్న వీర సైనికులు మరియు వాళ్ళ కుటుంబాలు అనాలోచిత అగ్ని పథ్ స్కీమ్ వల్ల విద్య, వైద్య సదుపాయాలు కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని, పెన్షన్ సౌకర్యం కూడా ఉండదు అని తెలపడం జరిగింది. సికింద్రాబాద్ ఘటనతో పాటు దేశ వ్యాప్తంగా అగ్ని పథ్ స్కీమ్ కు వ్యతిరేకంగా నిరసనలలో పాల్గొన్న ఆర్మీ అభ్యర్థుల మీద పెట్టిన కేసులను వెనక్కి తీసుకువాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం అగ్ని పథ్ స్కీమ్ ను యుద్ద ప్రాతిపదికన రద్దు చేయాలని ఒక వేళ రద్దు చేయకపోతే ఆర్మీ అభ్యర్థుల తరపున అండగా నిలిచి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమలు చేపడతామని హెచ్చరించారు.

## 15 క్వింటాళ్ళ పిడిఎస్ బియ్యం పట్టివేత

### సివిల్ సప్లై అధికారి డిప్యూటీ తహశీల్దార్ విజయేందర్



వికారాబాద్ బ్యూరో జూన్ 27 ప్రజా పాలన : 15 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలించే వాహనాన్ని సీజ్ చేశామని వికారాబాద్ డిప్యూటీ తహసిల్దార్ విజయేందర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని మర్రి చెన్నారెడ్డి చౌరస్తాలో అనుమానాస్పద. వాహనాన్ని పరిశీలిస్తే, ఆ వాహనంలో 15 క్వింటాళ్ళ పిడిఎస్ బియ్యం ఆచూకీ ఆనవాళ్ళు కనబడ్డాయని స్పష్టం చేశారు. చేవెల్ల మండల పరిధిలోని ఎన్కేపల్లి గేట్ సమీపంలో బాలు కీమారుడైన మెగావత్ శ్రీను 15 క్వింటాళ్ళ పిడిఎస్ బియ్యాన్ని తరలిస్తుండగా పట్టుకున్నామని తెలిపారు.

## రాయికల్ బస్టాప్ లో మౌలిక వసతులులేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు



రాయికల్ జూన్ 27 (ప్రజాపాలన ప్రతినిధి ):రాయికల్ మునిసిపల్ పరిధిలో బస్టాప్ లో ప్రయాణికులకు మరుగుదొడ్లు ఇతర సదుపాయాలులేక నానా ఇబ్బందులు పడుతున్నారు. చుట్టూపక్కల 4 మండలాల నుండి ప్రతిరోజు కొన్ని వేల మంది రాయికల్ ను సందర్శిస్తారు, అలాంటి బస్టాప్ లో ఇలా అరకొర వసతులతో ఉండటం వలన ప్రయాణికులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఇకనైనా అధికారులు మేల్కొని బస్టాప్ లో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయగలరని ప్రయాణికులు విన్నవించుకుంటున్నారు.

## నిరుపేద విద్యార్థిని, విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ



ఇబ్రహీంపట్నం, జూన్ 27 (ప్రజాపాలన ప్రతినిధి ): మండలంలోని వర్ష కొండ గ్రామంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థి విద్యార్థినులను ఆదుకోవాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోనీ విద్యనభ్యసిస్తున్న నిరుపేద విద్యార్థులకు 23 మూడు విద్యార్థి విద్యార్థులకు లాంగ్ నోట్ బుక్స్ మరియు స్టేషనరీ పంపిణీ చేశారు ఈ సందర్భంగా ,సురగి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి నిరుపేద విద్యార్థులకు ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో పాఠశాలల్లో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నామని మా వంతు సాయంగా అత్యంత దయనీయ స్థితిలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు నోట్స్ బుక్స్ పంపిణీ చేస్తున్నామని భవిష్యత్తులో కూడా ఇలాంటి అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, సురిగి శ్రీనివాస్ గౌడ్, రాంప్రసాద్, భగత్, మణిదీప్ , విక్కీ మరియు పాఠశాల ఉపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, రాజేందర్, కృష్ణ ప్రసాద్, మురళి, ఇమ్మానియేల్,ఇబ్రహీం, మమత, భాగ్యలక్ష్మి,, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## గాంధీ మహాత్ముని స్ఫూర్తి తో యువత ముందుకు సాగాలని గాంధీ విగ్రహావిష్కరణ చేసిన పి.సుదర్శన్- సర్పంచ్ పుల్లమ్మ..



పాలేరు నేలకొండపల్లి 27 ప్రజాపాలన ప్రతినిధి: జాతిపిత మహత్మ గాంధీ మార్గం ప్రతీ ఒక్కరికి అనుసరణీయమని వాసవి క్లబ్ అంతర్జాతీయ అధ్యక్షుడు పి.సుదర్శన్ అన్నారు. నేలకొండపల్లి గ్రేటర్, వనిత భక్తరామదాసు సంయుక్త ఆధ్వర్యంలో కోనాయిగూడెం లో ఏర్పాటు చేసిన మహత్మగాంధీ విగ్రహం ను ఆవిష్కరించారు. తొలుత గ్రామంలో కోలాటం. నృత్యాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నేటి తరం గాంధీ స్ఫూర్తి తో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఆయన చూపిన మార్గంలో పయనించాలని సూచించారు. మారుమూల గ్రామంలో కూడ మహత్మ గాంధీ విగ్రహాలను ఆవిష్కరించుకోవటం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. అనంతరం మండలం లో రాజేశ్వరపురం, నాచేపల్లి, నేలకొండపల్లి, వివిధ గ్రామాల్లో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా గవర్నర్ సుజాత, సర్పంచ్ పెంటమళ్ల పుల్లమ్మ, ఎంపీటీసీ “ లు రేగూరి వాసవి, దోసపాటి కల్పన, ఉప సర్పంచ్ వడ్లమూడి నర్సయ్య. వాసవి క్లబ్ ప్రతినిధులు రేగూరి హనుమంతరావు, దోసపాటి శేఖర్, దోసపాటి రామకృష్ణ, ఈగ అనిల్ కుమార్, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.


ప్రజాపాలన


జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| టి.రాంబాబు | శేర్లింగంపల్లి | 6301925113 |
| సత్య కిషోర్ | అమీర్‌పేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| పసుపులేటి ఈశ్వర్‌తేజ | మధిర రూరల్ | 6305269141 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 8688810293 |
| సి.మల్లేష్ | ఇబ్రహీపట్నం | 9618028334 |
| సాయికృష్ణ | వైరా | 9951486635 |
| దుంపాల రాజేష్ | మేడ్చల్ | 9000178307 |
| వై.నర్సింహులు | తాండూరు | 7207677049 |
| డి.ప్రవీణ్ కుమార్ | కొడంగల్ | 9866027635 |
| టి.సురేష్ చారీ | ఆసిఫాబాద్ | 9000983108 |
| డి.భాస్కర్ | బెల్లంపల్లి | 9440018863 |
| ఐ.నర్సింహయ్య | జన్నారం రూరల్ | 9493314399 |
| గొట్టె సురేందర్ | మంచిర్యాల టౌన్ | 9248528680 |
| గొడ్లబాబూరావు | తల్లాడ | 9848236015 |

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..

## శ్యామలతో పెళ్లి



**బిఎస్. రాములు**
సామాజిక వేత్త
బిసి కమీషన్ మాజీ ఛైర్మన్

**పెళ్లికి వచ్చిన ప్రముఖులు:**

మా పెళ్ళికి శ్యామల తరఫున ఎందరో ప్రముఖులు వచ్చారు. బీడీ కార్మిక సంఘ నాయకుడు కరీంనగర్ జిల్లా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి, మా పెద్ద వియ్యంకులు ఉశికల శంకరయ్య గారి పెద్ద బావ సి. ప్రభాకర్ గారంతో పాటు కొంతమంది కాంగ్రెస్ నాయకులు కూడా విచ్చేశారు. మా పెద్ద మామ చెన్న రాజగంగారామ్ స్థానిక రాజకీయ నాయకుడుగా సుప్రసిద్ధుడు కావడంతో వారి తరఫున కూడా ఎంతోమంది వచ్చారు. మాజీ ఎమ్మెల్యే రాయికల్‌కు చెందిన కడకుంట్ల గంగారాం, నాటి ఎమ్మెల్యే అంబల్ల రాజారాంతోపాటు చుట్టుపక్కల గ్రామాల సర్పంచులు కూడా పెళ్ళికి హాజరయ్యారు. శ్యామల తల్లిగారి బలగం చాలా పెద్దది. శ్యామల మేనమామలు నలుగురు. శ్యామల చిన్నమ్మలు, పెద్దమ్మలు ఐదుగురు. కస్తూరి రాజనర్సయ్య చెల్లి చెన్న గౌరమ్మ చెన్న నారాయణల పెద్ద కూతురు శ్యామల పెళ్ళి కావడంతో శ్యామల పెద్దమ్మ కొడుకులు బూస గంగారామ్, బూస రామచంద్రం, ఇంకో పెద్దమ్మ కొడుకు అనుమండ్ల దేవరాజం, తదితరులు హాజరయ్యారు. మా అత్త తరఫు వాళ్ళు నలుగురు అన్నదమ్ములు, ఐదుగురు అక్కచెల్లెల్ల పెద్ద బలగం. ఒకాయన కస్తూరి లక్ష్మణ్ ఐడిపిఎల్ జనరల్ మేనేజర్‌గా రిటైరయ్యారు. ఒకాయన కస్తూరి పెద్ద రాజనర్సయ్య కొ-ఆపరేటివ్ డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్‌గా రిటైరయ్యారు. మరొకాయన కస్తూరి రామన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా రిటైరయ్యారు. మా అత్త పెద్దక్క బూస పెద్దమ్మ, రెండవ అత్త హనుమాండ్ల చిన్నక్క, తోటికవళలు అయిన గంగత్తది పైడిమడుగే. చిన్నత్త పెండ్లి సంబంధం కుదిర్చిన మిట్టపెల్లి ఈశ్వరమ్మ ధర్మపురి. తదితరులు వారి కొడుకులు కోడండ్లు పెళ్ళికి విచ్చేశారు.

పైడిమడుగులోని నా క్లాస్‌మేట్స్ డా॥ రాజిరెడ్డి, సమ్మిరెడ్డి, మధుసూదన్‌రావు తదితరులు కూడా పెళ్ళికి హాజరైనట్టు గుర్తు. శ్యామల మేనత్త కొడుకు జగిత్యాల జైత్రయాత్ర నిర్మాతగా ప్రసిద్ధి చెందిన కల్లూరి నారాయణ, భూలక్ష్మి దంపతులతోపాటు శ్యామల పెదనాన్న కొడుకు కోఠి మెడికల్ కాలేజీలో ఆర్టిస్ట్‌గా పనిచేసి రిటైరైన చెన్న పరమేశ్వర్, వారి తమ్ముడు మధుసూదన్, శ్రీహరి తదితరులు అనేక ప్రాంతాలనుండి హాజరయ్యారు. పైడిమడుగులో చెన్నవారి వంశం సంబంధించి ఒక వీధికి వీధి చెన్నవారి వంశమే. అందరూ నూనె గానుగలు కట్టిన ఆనవాళ్లు ఉండేవి. శ్యామల తండ్రి చెన్న నారాయణగారికి ఒక అన్న, ఒక తమ్ముడు. అన్న రాజగంగారాం రాజకీయాల్లో గ్రామ పంచాయితీ కాంట్రాక్టులు చేస్తూ చుట్టుపక్కల గ్రామాల్లో సుప్రసిద్ధులు. ఈ పెద్ద మామ పాత్రను తీసుకుని అనేక వ్యాసాల్లో, కథల్లో స్ఫూర్తిదాయకంగా రాశాను. నక్సలైట్‌గా ఎదిగిన వారి మేనల్లుడు కల్లూరి నారాయణకు కూడా రాజకీయాల్లో ఆయనే స్ఫూర్తి అనవచ్చు.

కల్లూరి నారాయణ నక్సల్ ఉద్యమంలో పనిచేసి వెనక్కి వచ్చి హైదరాబాద్‌లో ఆర్టీసిలో కండక్టర్‌గా పనిచేసి రిటైరయ్యారు. మా చిన్న మామ కొడుకు చంద్రశేఖర్ స్థానికంగా ఆర్ఎంపి డాక్టర్‌గా ప్రసిద్ధుడయ్యాడు.

ధర్మపురి నుండి పెళ్లికి చాలామంది స్నేహితులు వచ్చారు. అప్పటికి జగిత్యాల వదిలి మూడేళ్ళు అవుతుంది. జగిత్యాల మిత్రులు చిన్ననాటి దోస్తులు తప్ప మిగతావాళ్ళు బాగా తగ్గిపోయారు. ధర్మపురి నుంచి వచ్చిన మిత్రులు అందరూ బ్రాహ్మణులే. నేను ధర్మపురి వెళ్ళడంవల్ల జగిత్యాల మిత్రులతో సంబంధాలు లేకుండా పోయాయి. ఎవరు ఎక్కడ ఉంటున్నారో తెలియదు. జాప్తాపురం పాత బంధువులు, జగిత్యాలలోని పాత బంధువులు చాలామంది పెళ్ళికి రాలేదు. పాత బంధుత్వాలు క్రమక్రమంగా విచ్చుకపోతున్నట్టు అనిపించింది. భోజనాలయ్యాక ఏ అర్ధరాత్రో పెళ్ళి జరిగింది.

పెళ్లిలో కొన్ని కట్న కానుకలు వచ్చాయి. కొందరు నగదు చదివించారు. బంధువులు కొందరు బట్టలు పెట్టారు. మంచాల గంగాధర్ రాధాకృష్ణల ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో చేసిన బొమ్మ బహూకరించారు. అది చాలాకాలం జగిత్యాలలో మా ఇంటిని అలంకరించింది. కొందరు స్టీల్, చాయ్ గ్లాసులు, కొందరు స్టీల్ సాసర్లు ఇచ్చారు. ఆ కాలంలో స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రలు గౌరవం పొందడం పెరిగింది. అల్యూమినియం, ఇత్తడి, రాగి స్థానంలో ఈ మూడు లోహాల స్థానంలో స్టెయిన్‌లెస్ స్టీల్ ప్రవేశించింది.

నగదు, కట్నాలు రూపాయి నుండి ఐదు, పది రూపాయల దాకా రాయించారు. మా తమ్ముడు గోపాల్ స్నేహితులు కూడా కొన్ని కానుకలు తెచ్చారు. అవి అయితే వేరు పడ్డప్పుడు అతని మిత్రులు ఇచ్చిన కానుకలు నాకే అని తీసుకున్నాడు. అట్లెట్లా నా పెళ్ళికి ఇచ్చినవి కదా! అని అడిగాను.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

# మన ఊరు మన బడి 89 పాఠశాలలను ఎంపిక





మధిర జూన్ 27 ప్రజా పాలన ప్రతినిధి : మండలం పరిధిలో ఆదివారం నాడు సమస్యలుగుండంలో ప్రభుత్వ పాఠశాలలునియోజకవర్గంలో 249 పాఠశాలలో 18,917 మందివిద్యార్థులువిద్యార్థులకు అందని పాఠ్యపుస్తకాలువేధిస్తున్న ఉపాధ్యాయుల కొరత నేలపైన కూర్చుని చదువుకుంటున్న విద్యార్థులు మన ఊరు మన బడి కింద 89 పాఠశాల ఎంపిక పేద విద్యార్థులు అత్యధికంగా విద్యనభ్యసించే ప్రభుత్వ పాఠశాలలు సమస్యల నుడిగుండంలో చిక్కుకున్నాయి. ప్రభుత్వ విద్య బలోపేతం కోసం అనేక చర్యలు తీసుకుంటున్నామని, ప్రైవేటు స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ స్కూళ్లను కార్పొరేట్ స్కూల్స్ వలే తీర్చిదిద్దుతామని పాలకుల చెపుతున్న మాటలు ఎండమావిగానే మిగిలిపోయాయి. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కొత్తగా చేపట్టిన మన ఊరు మన బడి పథకం కింద ఎంపిక చేసిన పాఠశాలల్లో కూడా ఇప్పటివరకు మౌలిక వసతులు కల్పించలేదు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కేవలం పత్రికా ప్రకటనలకే పరిమితం అవుతుందని ఉపాధ్యాయ సంఘాలు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నాయి. పాఠశాలలు ప్రారంభం నాటికే పుస్తకాలు దుస్తులు ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేయాల్సిన ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం తో పాఠశాలలో ప్రారంభమై రెండు వారాలైనా కూడా ఇప్పటివరకు విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేయలేదు. దీంతో విద్యార్థులు ఎలా చదువుకోవాలంటూ తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఈ ఏడాది నుండి ఇంగ్లీష్ మీడియం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. అయితే ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయకుండా పాఠశాలల్లో మౌలిక వసతులు తో పాటు విద్యార్థులకు కూర్చునేందుకు కనీసం బెంచీలు కూడా ఏర్పాటు చేయకపోవడంతో పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మధిర నియోజకవర్గంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు కలిపి మొత్తం 249 ఉన్నాయి ఈ పాఠశాలల్లో మొత్తం విద్యార్థులు 18,917 మంది చదువుకుంటున్నారు. వీరందరికీ ఇప్పటివరకు ప్రభుత్వం పుస్తకాలు దుస్తులు అందించలేదు. నియోజకవర్గంలో సుమారు 200 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. గతంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టల్లో విద్యా వాలంటీర్లు నియమించి వారి ద్వారా విద్యాబోధన చేశారు. ఈ ఏడాది ఇంతవరకు విద్యావలంటీర్లను కూడా ప్రభుత్వం రెన్యువల్ చేయలేదు. దీంతో పలు పాఠశాలలో విద్యార్థులకు విద్యాబోధన చేసేందుకు ఉపాధ్యాయులు కరువయ్యారు. మన ఊరు మనబడి పథకం కింద నియోజకవర్గంలో 89 పాఠశాలలను ఎంపిక చేశారు. వాటిలో మండలంలో ఒకటి మరియ రెండు స్కూళ్లను పైలెట్ పాఠశాలలుగా ఎంపిక చేసి అభివృద్ధి చేయాలని ప్రభుత్వం ఆలోచన చేసింది. అయితే పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన పాఠశాలలకు కూడా నామమాత్రంగానే నిధులు మంజూరు కావడంతో ఆ పాఠశాలలో కూడా అరకొరగానే పనులు చేపట్టారు. మధిర మండలంలో మొత్తం 56 పాఠశాలలు ఉండగా వాటిలో ప్రాథమిక పాఠశాలలు 31 ప్రాథమికోన్నత పాఠశాలలు 11 జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలు 14 ఉన్నాయి. ఈ పాఠశాలల్లో 4300 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. మధిర మండలంలో 45 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉండగా మన ఊరు మన బడి కింద 21 పాఠశాలలను ఎంపిక చేశారు. ఎర్రుపాలెం మండలంలో మొత్తం 52 పాఠశాలలు ఉండగా వాటిలో ప్రాథమిక పాఠశాల 35 ప్రాథమికోన్నత పాఠశాలలు 8 హై స్కూల్స్ 9 ఉన్నాయి. ఈ పాఠశాలలో మొత్తం 3,216 విద్యార్థులు చదువుకుంటున్నారు మన ఊరు మన బడి కింద 19 పాఠశాల ఎంపిక చేశారు. మండలంలో 40 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. బోనకల్లు మండలంలో మొత్తం 43 పాఠశాలలు ఉన్నాయి. వాటిలో ప్రాథమిక పాఠశాలలు 32 ప్రాథమికోన్నత పాఠశాల 1 హైస్కూల్స్ 10 ఉన్నాయి. వాటిలో 2731 మంది విద్యార్థులు చదువుతున్నారు. మండలంలో 43 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉండగా మన ఊరు మన బడి కింద పదిహేను పాఠశాలలను ఎంపిక చేశారు. చింతకాని మండలంలో మొత్తం 44 పాఠశాలలు ఉండగా వాటిలో ప్రాథమిక పాఠశాల 30 ప్రాథమికొన్నత పాఠశాలలు రెండు హైస్కూల్స్ 12 ఉన్నాయి. ఈ పాఠశాలలో మొత్తం 3720 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. మండలంలో 36 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉండగా, మన ఊరు మనబడి పథకం కింద 16 పాఠశాల ఏర్పాటు చేశారు. ముదిగొండ మండలంలో మొత్తం 54 పాఠశాలలు ఉండగా అందులో ప్రాథమిక పాఠశాలలో 36 ప్రాథమికోన్నత పాఠశాలలు మూడు హైస్కూల్స్ 15 ఉన్నాయి. ఈ పాఠశాలల్లో 4950 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. మండలంలో 18 పాఠశాలను మన ఊరు మనబడి కింద ఎంపిక చేశారు. మండలంలో 36 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

**పాత పుస్తకాలతోనే విద్యాబోధన చేస్తున్నామ్**
**వై.కోటారెడ్డి హెచ్.ఎం. బాలికల ప్రాథమిక పాఠశాల మధిర**

ప్రభుత్వం విద్యార్థులకు ఇంకా పుస్తకాల అందించలేదు. పాత పుస్తకాలతోనే విద్యార్థులకు విద్యాబోధన చేస్తున్నాం!. బడిబాట సందర్భంగా విద్యార్థుల ఇళ్లకు వెళ్లినప్పుడు పుస్తకాలు యూనిఫాం ఎప్పుడు ఇస్తారని ప్రశ్నిస్తున్నారు. దీంతో కొంత ఇబ్బంది పడుతున్నాం. త్వరలోనే పుస్తకాలు పంపిణీ చేస్తాంమండల విద్యాశాఖ అధికారి ప్రభాకర్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు త్వరలోనే పుస్తకాలు పంపిణీ చేస్తామని మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్ తెలిపారు. ఈ సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం ప్రవేశ పెట్టడం వల్ల పుస్తకాల ముద్రణ కొంత జాప్యం జరిగిందని ఆయన పేర్కొన్నారు. తెలుగు ఇంగ్లీష్ మీడియం విద్యార్థులకు త్వరలోనే పుస్తకాలు, యూనిఫాం అందిస్తామని ఆయన వెల్లడించారు.

## అగ్నిపథ్ పథకాన్ని రద్దు చేయాలి: సీఎల్పీ లీడర్ మల్లు భట్టి విక్రమార్క



మధిర జూన్ 27 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో సోమవారం నాడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్మీలో ఉద్యోగాల కోసం కేంద్ర ప్రభుత్వం తాజాగా తీసుకువచ్చిన అగ్నిపథ్ పథకాన్ని తక్షణమే రద్దు చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ శాసనసభ పక్ష నేత మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు. సోమవారం ఖమ్మం జిల్లా మధిరలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అగ్నిపథ్ పథకాన్ని నిరసిస్తూ సత్యాగ్రహం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్మీ ఉద్యోగాల నియామకాలను పాత పద్ధతిలోనే కొనసాగించాలని ఆయన సూచించారు. ఆర్మీలో అగ్నిపథ్ పథకం పేరుతో నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుకునే విధానాన్ని విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికే నిరుద్యోగులు ఆర్మీలో ఉద్యోగాలు పొందేందుకు ప్రభుత్వం గత సంవత్సరం మార్చి 26 నుండి 30 వరకు పరుగు పందెం దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించి రాత పరీక్ష రాసేందుకు అర్హులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. అర్హత సాధించిన వారికి రాత పరీక్ష నిర్వహించాల్సి ఉందన్నారు. కరోనా కారణంగా రాతపరీక్ష వాయిదా వేశారు. అర్హత పొందిన అభ్యర్థులు రాత పరీక్ష రాసేందుకు శిక్షణలో ఉండగా కేంద్ర ప్రభుత్వం రిక్రూట్మెంట్ నోటిఫికేషన్ రద్దు చేయడం వల్ల నిరుద్యోగులు తీవ్ర ఆందోళనకు గురయ్యారని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన అగ్నిపద్ పథకం వలన అగ్ని వీరులకు ఎటువంటి ఉపయోగం లేదన్నారు. ఎంతో కష్టపడి మిలటరీలో ఉద్యోగం పొందిన వారు నాలుగేళ్లలో కేవలం 25 శాతం మందినే పర్మినెంట్ చేసి మిగతా వారిని ఎటువంటి ఉద్యోగ బెనిఫిట్స్ లేకుండా తొలగించడం దుర్మార్గమన్నారు. ఇటువంటి పథకాన్ని తక్షణమే రద్దు చేసి పాత విధానం ద్వారానే ఆర్మీ ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వాలన్నారు.

## అగ్నిపథ్ నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సత్యాగ్రహ దీక్ష



వైరా, ప్రజాపాలన ప్రతినిధి: ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో అగ్నిపథ్ నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సత్యాగ్రహ దీక్ష చేపట్టారు ఈ దీక్షా శిబిరంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు రాందాస్నాయక్ పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందని విమర్శించారు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా మోసం చేసిందని ఇప్పుడు అగ్నిపథ్ కార్యక్రమాన్ని చేపట్టి యువతను నష్టపరుస్తుందని అన్నారు దీని వల్ల నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని అన్నారు అగ్ని పద్ నోటిఫికేషన్ను వెంటనే రద్దు చేసి యువతకు పాత పద్ధతినే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు దాసరి దానియేలు మండల కాంగ్రెస్ నాయకులు మహిళా సంఘ నాయకులు పాల్గొన్నారు

## మంచినీళ్లు సమస్యకు శాశ్వత పరిష్కారం: మేయర్ జక్క వెంకట్ రెడ్డి



మేడిపల్లి, జూన్27 (ప్రజాపాలన ప్రతినిధి) :పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మంచినీళ్లు సమస్యకు శాశ్వత పరిష్కారం చేస్తున్నామని మేయర్ జక్క వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు కార్పొరేషన్ పరిధిలోని 25వ డివిజన్ శ్రీసాయి నగర్ కాలనీ పోలీస్ క్వార్టర్స్ లో స్థానిక కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో కొత్తగా మిషన్ భగీరథ పైప్లైన్ పనుల శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేయర్ జక్క వెంకట్ రెడ్డి, జలమండలి మేనేజర్ రమ్యప్రియ పాల్గొని కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. అనంతరం కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి మాట్లాడుతూ 25వ డివిజన్లోని విహరిక,సాయి నగర్,సాయి నగర్ హిల్స్,క్రాంతి కాలనీ లలో అతి తొందరలో మంచినీళ్ల పైప్లన్ పనులు ప్రారంభించి, రానున్న రెండు మూడు మాసాల్లో రోజు విడిచి రోజు నీళ్లు అందించేలా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి వర్క్ ఇన్స్పెక్టర్ విజయపాల్ రెడ్డి, సాయినగర్ కాలనీ అధ్యక్షులు రవిందర్ చారి, కార్యదర్శి హరిందర్ యాదవ్,డివిజన్ సునిల్,కార్యదర్శిచంద్రశేఖర్,లక్ష్మీ,రాజేశ్వరి,ప్రభాకర్ చారి,సుదర్శన రెడ్డి,పున్నారెడ్డి, సత్యనారాయణ, నరేందర్,భాను,ప్రదీప్,శ్రీనివాస్ రెడ్డి, మధు,విజయ్, సంతోష్ రెడ్డి, మల్లరెడ్డి,రాజు,శ్రీనివాస్,యాదగిరి పాల్గొన్నారు.

## కురువెళ్ల చారిటబుల్ ఫౌండేషన్ ద్వారా పుస్తకాల పంపిణీ



మధిర రూరల్ జూన్ 27 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాల్టీ పరిధిలో సోమవారం నాడు లికురువెళ్ళ చారిటబుల్ ఫౌండర్ కురువెళ్ళ కృష్ణ చే మధిర గవర్నమెంట్ ప్రైమరీ స్కూల్ (సిపిఎస్) నందు ఈ రోజున 95 మంది పిల్లలకు బుక్స్ పంపిణీ చేసినారు. కురువేళ్ల చారిటబుల్ ఫౌండర్ కృష్ణ మాట్లాడుతూ ప్రైమరీ స్కూల్లో నిరుపేదలైన విద్యార్థులకు బుక్స్ పంపిణీ మా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సాధ్యమైనంతవరకు ఉచితంగా అందజేయడం జరుగుతుందని తెలిపారు అలాగే పిల్లలు మంచిగా చదువుకొని ప్రయోజకులు అయి మంచి ఉద్యోగాలు సంపాదించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో హెచ్ఎం కృష్ణమూర్తి, ఇంచార్జ్ హెచ్ఎం వెంకటేశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయుడు హుస్సేన్, మన తెలంగాణ స్టాఫ్ రిపోర్టర్ నాళ్ల శ్రీనివాసరావు, వేములపల్లి మల్లికార్జునరావు, వేములపల్లి విశ్వనాథం, దాచేపల్లి రాము, వజినేపల్లి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.




## ఇంతకీ ప్రభాస్ రీమేక్ ఉన్నట్టా లేనట్టా?




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ దాదాపు పదహేడేళ్ల క్రితం అంటే 2005లో నటించిన హై వోల్టేజ్ యాక్షన్ ఎంటర్ టైనర్ 'ఛత్రపతి'. దర్శకధీరుడు రాజమౌళి భారీ స్థాయిలో తెరకెక్కించిన ఈ మూవీ అప్పట్లో రికార్డు స్థాయి విజయాన్ని సాధించిన ప్రభాస్ ని మాస్ హీరోగా నిలబెట్టింది. ఒక విధంగా చెప్పాలంటే ఈ మూవీ ప్రభాస్ ని స్టార్ హీరోల జాబితాలో చేర్చిందని చెప్పొచ్చు. ఈ మూవీని ఇన్నేళ్ల తరువాత హిందీలో రీమేక్ చేయాలని ఈ మూవీ ద్వారా బాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయం కావాలని నిర్ణయించుకున్నాడు యంగ్ హీరో బెల్లంకొండ శ్రీనివాస్. మాస్ మసాలా యాక్షన్ చిత్రాలకు కేరాఫ్ అడ్రస్ గా నిలిచిన స్టార్ డైరెక్టర్ వి.వి.వినాయక్ ఈ రీమేక్ కు దర్శకుడు. 'ఆర్ఆర్ఆర్' మూవీని ఉత్తరాదిలో విడుదల చేసిన డా. జయంతి లాల గడ ఈ మూవీకి నిర్మాత. గత కొన్ని నెలల క్రితం ఈ మూవీ కోసం భారీ సెట్ లు వేశామని త్వరలోనే అందులో షూటింగ్ చేయబోతున్నామంటే మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ మూవీ కోసం భారీ స్థాయిలో మేకోవర్ పరంగా హీరో బెల్లంకొండ శ్రీనివాస్ జాగ్రత్తలు తీసుకుంటున్నట్టుగా ప్రచారం జరిగింది. ఆ తరువాత కురిసిన భారీ వానలకు 'ఛత్రపతి' రీమేక్ కోసం వేసిన సెట్ లన్నీ పాడైపోయాయి. దీంతో మళ్లీ కొత్తగా సెట్ లని నిర్మిస్తామని త్వరలోనే షూటింగ్ మొదలు పెడతామని మేకర్స్ ప్రకటించారు. ఆ తరువాత నుంచి ఇంత వరకు ఈ మూవీకి సంబంధించిన అప్ డేట్ లేదు. ఇంతకీ ఈ రీమేక్ మొదలైందా? .. స్టార్టింగ్ లోనే ఆగిందా? అన్నది క్లారిటీ లేదు. హీరో బెల్లంకొండ శ్రీనివాస్ ఈ మూవీపై వున్న గట్టి నమ్మకంతో ఇంత వరకు మరో ప్రాజెక్ట్ ని అంగీకరించలేదు. దీంతో 'ఛత్రపతి' రీమేక్ ఉన్నట్టా ? లేనట్టా అనే కామెంట్ లు వినిపిస్తున్నాయి. షూటింగ్ మొదలు పెట్టారా? .. ఇంకా మొదలు పెట్టలేదా? లని నెట్టింట కామెంట్ లు చేస్తున్నారు. ప్రభాస్ హై వోల్టేజ్ యాక్షన్ ఎంటర్ టైనర్ గా తెరకెక్కిన ఈ మూవీని రీక్రియేట్ చేయడం హీరో బెల్లంకొండ శ్రీనివాస్ చేస్తున్న సాహసమే అని చెప్పాలి. మరి ఇంత సాహసానికి పూనుకున్న ఈ మూవీ ఎంత వరకు వచ్చింది?.. ఎప్పుడు బాలీవుడ్ లో రిలీజ్ కాబోతోందన్నది మాత్రం మేకర్స్ నుంచి ఎలాంటి స్పష్టత లేదు. ఇదిలా వుంటే ఈ మూవీకి టైటిల్ ప్రధాన సమస్యగా మారినట్టుగా తెలుస్తోంది. 'ఛత్రపతి' టైటిల్ తో పాటు శివాజీ టైటిల్స్ ని బాలీవుడ్ కు సంబంధించిన మేకర్స్ ఇప్పటికే రిజిస్టర్ చేయించుకున్నారట. దీంతో బెల్లంకొండ శ్రీనివాస్ మూవీకి టైటిల్ దొరకని పరిస్థితి. కరెక్ట్ యాప్ట్ టైటిల్ కోసం మేకర్స్ ప్రస్తుతం వెతుకుతున్నారట. ఇది తెలిసిన వాళ్లంతా ఈ రీమేక్ ఎప్పటికి పూర్తయ్యేను ఎప్పటికి హిందీ ప్రేక్షకుల ముందుకొచ్చేను అని కామెంట్ లు వినిపిస్తున్నాయి.

## అరుదైన ఘనత సాధించిన రామ్ "బుల్లెట్" సాంగ్




రామ్ పోతినేని తన కొత్త చిత్రం ది వారియర్‌తో రాబోతున్నాడు మరియు ఈ ద్విభాషా చిత్రానికి లింగుసామి దర్శకుడు. నెల రోజుల క్రితం విడుదలైన ఈ సినిమా ఫస్ట్ సింగిల్ బుల్లెట్ ఇటీవలే 100 మిలియన్ వ్యూస్ మార్కును అధిగమించింది. తెలుగు మరియు తమిళ వెర్షన్‌లలో విడుదల చేయడం ద్వారా భారీ వ్యూస్ ను సొంతం చేసుకుంది. కొద్ది రోజుల్లోనే ఈ పాటకు మరో 25 మిలియన్ వ్యూస్ వచ్చాయి, ఇప్పుడు యూట్యూబ్‌లో 125 మిలియన్ వ్యూస్ వచ్చాయి. మోజ్ యాప్‌లో, పాట 11 బిలియన్ ప్లేలను పొందింది. మోజ్‌లో 10 బిలియన్ ప్లేలను పూర్తి చేసిన సౌత్ ఇండియా నుండి మొదటి పాట ఇదే. ఇన్‌స్టాగ్రామ్ రీల్స్, స్పాటిఫై లైక్‌లు మరియు మరెన్నో దాంట్లో ఈ సాంగ్ సత్తా చాటుతోంది. డీఎస్పీ బీట్‌లు అందరినీ ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. వారియర్ జూలై 14, 2022న విడుదల కానుంది. ఈ చిత్రంలో కృతి శెట్టి కథానాయికగా నటిస్తోంది.


## పెళ్లి పీటలెక్కబోతున్న రామ్..?



టాలీవుడ్ సీనియర్ ప్రొడ్యూసర్ స్రవంతి రవికిశోర్ ఫ్యామిలీ నుంచి హీరోగా ఎంట్రీ ఇచ్చిన రామ్ పోతినేని.. ఇండస్ట్రీలో తనకంటూ ఓ గుర్తింపు సంపాదించుకున్నారు. సినీ బ్యాగ్రౌండ్ తో వచ్చినా సినిమా కోసం ఎంతో కష్టపడి ఈ స్థాయికి వచ్చారు. డాన్సులు ఫైట్స్ నటనలో ప్రత్యేకతను చాటుకున్నారు. ఈ క్రమంలో మంచి ఫాలోయింగ్ ను ఏర్పరచుకున్నాడు.. మార్కెట్ ను బాగా పెంచుకొని ఉస్తాద్ హీరోగా మారిపోయాడు. అయితే ఇస్మార్ట్ హీరో త్వరలో పెళ్లి పీటలు ఎక్కబోతున్నట్టు వార్తలు వస్తున్నాయి. 2006లో 18 ఏళ్ల వయసులోనే 'దేవదాస్' సినిమాతో హీరోగా తెరంగేట్రం చేసిన రామ్.. 16 ఏళ్ల సినీ కెరీర్ పూర్తి చేసుకున్నారు. ఇక ఆయన పెళ్లి గురించి చాలా రోజులుగా వార్తలు వినిపిస్తున్నాయి. అయితే ఇటీవలే 35 ఏట అడుగుపెట్టిన హ్యాండ్సమ్ హీరో వివాహం గురించి ఇప్పుడు ఓ ఆసక్తికరమైన వార్త ఫిలిం సర్కిల్స్ లో చక్కర్లు కొడుతోంది. తాజాగా వినిపిస్తున్న టాక్ ప్రకారం రామ్ ఈ ఏడాదే పెళ్లి చేసుకొని ఓ ఇంటి వాడు కావాలని ప్లాన్ చేసుకుంటున్నారట. ఇప్పుడు ఆషాడ మాసం ఉన్న కారణంగా ఆగస్ట్ నెలలో నిశ్చితార్థం జరపాలని పెద్దలు నిర్ణయించుకున్నారట. అలాగే కార్తీక మాసంలో అంటే వచ్చే నవంబర్ లో రామ్ పెళ్లి చేయాలని ఇంట్లో అనుకుంటున్నారట. హీరో రామ్ సినీ రంగానికి చెందిన అమ్మాయినే పెళ్లి చేసుకుంటాడని ఆ మధ్య ప్రచారం జరిగింది. కానీ ఇప్పుడు మాత్రం తన చిన్ననాటి స్నేహితురాలితో ప్రేమలో ఉన్నాడని.. ఆమెనే వివాహం చేసుకోబోతున్నాడని అంటున్నారు. ఆమె ఒక ప్రముఖ వ్యాపారవేత్త కుమార్తె అని.. వీరి ప్రేమకు ఇరు కుటుంబాలకు చెందిన పెద్దలు అంగీకారం తెలిపారని.. ఈ క్రమంలోనే పెళ్లి ఫిక్స్ చేసినట్లు చెబుతున్నారు. ఇందులో నిజమెంతో తెలియాలంటే ఇంకొన్నాళ్లు వేచి చూడాల్సిందే. ఇక సినిమాల విషయానికొస్తే.. 'ఇస్మార్ట్ శంకర్' తో తన కెరీర్ లోనే బిగ్గెస్ట్ హిట్ అందుకున్న రామ్.. 'రెడ్' చిత్రంతో పర్వాలేదనిపించారు. ప్రస్తుతం కోలీవుడ్ డైరెక్టర్ లింగుసామి దర్శకత్వంలో 'ది వారియర్' అనే సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ఇది రాపో కి ఫస్ట్ బైలింగ్వల్ మూవీ.. అలానే తమిళ్ డెబ్యూ సినిమా. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని.. జూలై రెండో వారంలో విడుదల చేయనున్నారు. దీని తర్వాత బోయపాటి శ్రీను తో కలిసి రామ్ ఓ భారీ సినిమా ప్లాన్ చేశారు. ఇది పాన్ ఇండియా మూవీ. తెలుగుతో పాటుగా హిందీ తమిళ్ మలయాళ కన్నడ భాషల్లో విడుదల కానుంది. డబ్బింగ్ చిత్రాలతో నార్త్ మార్కెట్ లో క్రేజ్ సంపాదించుకున్న రామ్.. ఈసారి హిందీలో తన చిత్రాన్ని థియేట్రికల్ రిలీజ్ చేయబోతున్నారు.

## మరో బ్లాక్ బస్టర్ హిట్ కు నాంది

అనుకోని సమయంలో కలిసిన కాంబినేషన్ హిట్ కాంబినేషన్ గా మారితే మళ్లీ వాళ్లిద్దరిని కలిపి మరో క్రేజీ ప్రాజెక్ట్ కి శ్రీకారం చుడుతుంటారు. అలాంటి క్రేజీ కాంబినేషనే మళ్లీ కలిసి పనిచేయబోతోంది. సరైన హిట్ కోసం ఎదురుచూస్తున్న హీరో అల్లరి నరేష్ కు 'నాంది' మూవీతో సూపర్ హిట్ లభించింది. ఈ మూవీని విజయ్ కనకమేడల అనే కొత్త దర్శకుడు తెరకెక్కించారు. చేయని తప్పుకి శిక్ష అనుభవించే ఓ అమాయకుడు తరిగబడితే ఎలా వుంటుందనే ఆసక్తికరమైన కథ కథనాలతో ఈ మూవీని రూపొందించారు. అల్లరి నరేష్ లోని కొత్త కోణాన్ని ఆవిష్కరించిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందించడమే కాకుండా హీరో నరేష్ కు మంచి పేరు తెచ్చిపెట్టింది. దీంతో అల్లరి నరేష్ మళ్లీ ట్రాక్ లోకి వచ్చేశాడు. ప్రస్తుతం 'సభకు నమస్కారం' 'ఇట్లు మారేడుమిల్లి ప్రజానీకం' అంటూ రెండు విభిన్నమైన చిత్రాల్లో నటిస్తున్నారు. హీరోగా మళ్లీ స్పీడు పెంచారు. ఇదిలా వుంటే మరోసారి బ్లాక్ బస్టర్ హిట్ కు నాంది పడింది. 'నాంది' సినిమాతో సూపర్ హిట్ కాంబినేషన్ అనిపించుకున్న అల్లరి నరేష్ విజయ్ కనకమేడల మరోసారి కలిసి సినిమా చేయబోతున్నారు. ఈ మూవీని కృష్ణార్జున యుద్ధం మజిలీ గాలి సంపత్ టక్ జగదీష్ చిత్రాల నిర్మాణ సంస్థ షైన్ స్క్రీన్స్ బ్యానర్ పై సాహు గారపాటి హరీష్ పెద్ది నిర్మించనున్నారు. ఈ విషయాన్ని చిత్ర బృందం అధికారికంగా సోమవారం ప్రకటించింది. 'ఏ షాడో ఆఫ్ హోప్' పేరుతో ఓ కాన్సెప్ట్ పోస్టర్ ని విడుదల చేసింది. విజయ్ కనకమేడల అల్లరి నరేష్ 2 అంటూ విడుదల చేసిన పోస్టర్ పై బేడీలు వేసిన చేతులు జత చేయగా షాడోలో 'డేగ' సింబల్ కనిపిస్తోంది. బహుషా ఈ మూవీకి దీన్నే టైటిల్ గా ఖరారు చేయబోతున్నారని స్పష్టమవుతోంది. పవర్ ఫుల్ న్యూ ఏజ్ యాక్షన్ థ్రిల్లర్ గా ఈ మూవీ వుండబోతోందని నరేష్ కోసం విజయ్ కనకమేడల పవర్ ఫుల్ కథని అందించాడని మేకర్స్ చెబుతున్నారు. ఈ మూవీలో నరేష్ ఇంటెన్స్ రోల్ లో కనిపించబోతున్నాడని క్రేజీ కాంబినేషన్ లో రూపొందనున్న ఈ మూవీ మరో బ్లాక్ బస్టర్ కి నాందిగా నిలవడం ఖాయమని చెబుతున్నారు. ప్రస్తుతం నరేష్ నటిస్తున్న 'సభకు నమస్కారం' 'ఇట్లు మారేడుమిల్లి ప్రజానీకం' చిత్రాల తరువాత ఈ ఇంటెన్స్ యాక్షన్ థ్రిల్లర్ ని పట్టాలెక్కిస్తారట. ఈ చిత్రానికి సంబంధించిన నటీనటులు సాంకేతిక నిపుణుల వివరాలని మేకర్స్ త్వరలోనే ప్రకటించనున్నారు.




## తల్లి కాబోతున్న అలియాభట్



బాలీవుడ్ క్రేజీ హీరోయిన్ అలియా భట్ .. ఇటీవల రాజమౌళి అత్యంత భారీ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించిన మల్టీస్టారర్ 'ఆర్ఆర్ఆర్' మూవీతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన విషయం తెలిసిందే. పాత్ర నిడివి చాలా తక్కువే అయినా తనదైన మార్కు నటనతో సీత పాత్రలో ఆకట్టుకుని ప్రశంసల్ని సొంతం చేసుకుంది. తెలుగులో చేసిన తొలి చిత్రమే పాన్ ఇండియా వైడ్ గా రికార్డు స్థాయిలో పాన్ ఇండియా వైడ్ గా బ్లాక్ బస్టర్ హిట్ గా నిలవడంతో అలియాభట్ ని మరిన్ని తెలుగు సినిమాల్లో నటింపజేయాలని మేకర్స్ ప్రయత్నాలు చేశారు. అందరిని ఆశ్చర్యపరుస్తూ అలియాభట్ క్రేజీ హీరో రణ్ బీర్ కపూర్ ని వివాహం చేసుకుంది. హనీమూన్ ని కూడా ప్లాన్ చేసుకోని అలియా భట్ తెలుగులో ప్రపోజల్ లో వున్న ఎన్టీఆర్ ప్రాజెక్ట్ నుంచి తప్పుకుంది. ఇదిలా వుంటే సోమవారం అలియా భట్ సోషల్ మీడియా ఇన్ స్టా వేదికగా పెట్టిన పోస్ట్ ఫొటోలు ఆమె అభిమానుల్ని షాక్ కు గురిచేశాయి. అలియా సోమవారం షాకింగ్ న్యూస్ ని వెల్లడించి అందరిని విస్మయానికి గురిచేసింది. తాను తల్లిని కాబోతున్నానని త్వరలోనే మా బేబీ వస్తోందంటూ తను షేర్ చేసిన ఫొటో కు క్యాప్షన్ ఇచ్చి తన ప్రెగ్నెన్సీ విషయాన్ని బయటపెట్టింది. హాస్పిటల్ బెడ్ పై పడుకుని కంప్యూటర్ స్క్రీన్ పై తన గర్భాన్ని చూసుకుంటూ అలియా కనిపించింది. పక్కనే రణ్ బీర్ టోపీ ధరించి కనిపించాడు. అలియా భట్ స్వయంగా షేర్ చేసిన ఈ ఫొటో ప్రస్తుతం నెట్టింట వైరల్ గా మారి పలువురిని షాక్ కు గురిచేస్తోంది. దాదాపు ఐదేళ్లుగా ప్రేమించుకుంటున్న రన్ బీర్ అలియా జంట రీసెంట్ గా వివాహం చేసుకుంది. ఏప్రిల్ లో వీళ్ల వివాహం జరిగింది. పెళ్లి తరువాత ఈ జంట హనీమూన్ అంటూ ఎలాంటి టూర్ ని ప్లాన్ చేసుకోలేదు. ఎక్కడికీ వెళ్లలేదు కూడా. ఎవరి సినిమా పనుల్లో వారు గత కొన్ని రోజులుగా బిజీ బిజీగా గడిపేస్తున్నారు. పెళ్లై మూడు నెలలు తిరక్కుండానే అలియా గర్భవతి కావడం పలువురిని షాక్ కు గురిచేస్తోంది. ఈ విషయం తెలిసిన బాలీవుడ్ ప్రముఖులు రణ్ బీర్ అలియా భట్ లకు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. కృతి సనన్ రకుల్ ప్రీత్ కరణ్ జోహార్ టైగర్ ష్రాఫ్ వంటి వారు అలియా జంటకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో వున్నారు. ఇదిలా వుంటే కెరీర్ పీక్స్ లో వున్న ఈ టైమ్ లో అలియా ప్రెగ్నెన్సీని కోరుకోవడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేస్తోంది. మాతృత్వాన్ని ఇంత త్వరగా ఎవరూ కోరుకోరు కానీ అలియా భట్ మాత్రం వెంటనే రణ్ భీర్ బిడ్డకి తల్లిని కావాలని తాపత్రయపడుతుండటం ఇద్దరి మధ్య వున్న ప్రేమని తెలియజేస్తోందిని ఈ విసయంలో అలియా భట్ గ్రేట్ అని అంతా ప్రవంసలు కురిపిస్తున్నారు. అయితే మరి కొంత మంది మాత్రం నిజంగా అలియా ప్రెగ్నెంటా లేక ఏదైనా సినిమా ప్రమోషన్ కోసం ఇలా చేస్తున్నారా? అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)
జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ
బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం
1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.
సంప్రదించండి
Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,
Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004
E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989